بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly **BADAR**
Qadian

సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్

సంపుటి 6
సంచిక 41
వార్షిక చందా 575/-రూ॥

www.akhbarbadrqadian.in

14 అక్టోబర్, 2021 క్రీ. శ. 14 ఇఖా, 1400 హి. శ.
07 రబీఉల్ అవ్వల్ 1443 హి. ఖ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَکُلُوۡا مِمَّا رَزَقَکُمُ اللّٰہُ
حَلٰلًا طَیِّبًا ۪ وَّاتَّقُوا اللّٰہَ
الَّذِیۡۤ اَنۡتُمۡ بِہٖ مُؤۡمِنُوۡنَ

అనువాదం: అల్లాహ్ మీకిచ్చిన వాటిలో నుండి ధర్మబద్ధమైన, పరిశుద్ధమైనవి తినుడు. మీరు విశ్వసించు అల్లాహ్ ధర్మమును పాటింపుడు. (మా ఇదాహ్:89)

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరించని విధానాలన్నియు వ్యర్థమైనవే. అల్లాహ్ తాలా ఈ పరంపరను స్థాపించి, తద్వారా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తయారు చేసినటు వంటి సమాజంను మరల తయారు చేయాలని భావిస్తున్నాడు.**

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌఊద్ వ మహ్దియే మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం.**

### అన్అమ్త అలైహిం సూక్తి విశ్లేషణ:-

పవిత్ర ఖుర్ఆన్ యొక్క ఒక సూక్తి మరొక సూక్తికి విశ్లేషణగా వ్యవహరిస్తాయనే విషయాన్ని ఎన్నడు కూడ మర్చిపోకూడదు. ఒకచోట ఒక విషయాన్ని సాధారణముగా తెలియజేసి ఉండవచ్చును. కాని మరొక చోట ఆ విషయాన్నే ఎంతో వివరముగా స్పష్టముగా విడమర్చి చెప్పవచ్చును. ఒక విధముగా చెప్పదలచినచో రెండవ భాగం మొదటి భాగానికి విశ్లేషణ. కావున ఇక్కడ ప్రస్తావించినట్లుగా సిరాతల్లజీనా అన్అమ్త అలైహిం (ఫాతిహా:7) ఒక సాధారణమైన రీతిలో పేర్కొనబడింది. కాని మరొక చోట మున్ఇమ్ అలైహిం అంటే ఎవరో స్వయముగా విడమర్చి చెప్పినది. మినన్నబియ్యీన వ స్సిద్దీఖీన వష్షుహదాఇ వస్సాలిహీన (నిసా:70) అనగా మున్ఇమ్ అలైహిం నలుగు వర్గాలుగా ఉంటారు. వారు ప్రవక్తలు, సత్యవంతులు, అమరులు, సత్పురుషులు. ప్రవక్తలలో నాలుగు విశిష్టతలు ఉంటాయి. ఎందుకనగా ఇది అత్యంత గొప్ప మహాత్యం. కావున ఆయా మహాత్యములను పొందడం కోసం సరైన ప్రయత్నం ఎంత అవసరమో అంతే స్థాయిలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించి చూపిన విధానాలను తప్పక అనుసరించడం ప్రతి మానవునిపై విధిగావించబడింది.

### ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపిన మార్గమును ఎన్నడు వీడకుము:-

నేను మీకు మరొక విషయాన్ని కూడ తెలియ జేయాలని భావిస్తున్నాను. అనేక మంది తాము స్వయముగా కనిపెట్టుకున్న జపాలు, తాపాల ద్వారా ఆయా మహాత్యములను పొందాలని ప్రయత్నిస్తుంటారు. కాని నేను మీకు తెల్పునదేమనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరించని విధానాలన్నియు వ్యర్థమైనవే. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మించి మున్ఇం అలైహి యొక్క మార్గపు స్వచ్ఛమైన అనుభవకారులు మరెవరైనా ఉన్నారా?. వారి (స)పై ప్రవక్తృత్వపు మహాత్యములన్నియు ముగిసిపోయాయి. వారు (స) అనుసరించిన మార్గమే చాలా సరైన మరియు సామీప్యపు మార్గం. ఆ మార్గాలను వదిలి ఇతర మార్గాలను అన్వేషించడం అవి బహిర్గతముగా ఎంతటి ఆనందాన్ని కల్గించిన కూడ నా దృష్టిలో ఆ మార్గాలన్నియు వినాశనం చేయునవే. దేవుడు నాకు ఈ విషయాన్ని ఈ విధముగానే తెల్పినాడు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వచ్ఛతతో, మనస్పూర్తిగా అనుసరించడం వలన దేవుడు ప్రసన్నమవుతాడు. కావున వారి అనుసరణను వీడి ఎవరైన జీవితమంతయు ఎన్ని నమాజ్లు చేసిన కూడ అవి వారిని ఏ లక్ష్యానికి కూడ అందిపుచ్చుకోనివ్వవు...

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మార్గంను ఏ మాత్రం వీడకుము. రకరకాల జపాలను ప్రజలు కనుక్కొవడాన్ని నేను చూస్తున్నాను. తల క్రిందులుగా వ్రేలాడుతుంటారు. సన్యాసుల వలే ఏకాంత జీవితాలను జీవిస్తుంటారు. ఇవన్నియు వృధా ప్రాయసాలే. తలక్రిందులుగా వ్రేలాడడం, ఆధారం లేని మాధ్యమాలను జపించుకోవడం, అన్యులను స్మరించుకోవడం వంటివి ప్రవక్తలు అలైహిముస్సలాం లా సాంప్రదాయం కాదు. ఇందుకే అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఉత్తమమైన మార్గదర్శకులని బిరుధునిచ్చారు. లకుం ఫి రసూలిల్లాహి ఉస్వతున్ హసనతున్ ( అహ్జాబ్: 22) కావున మీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడలోనే నడువుము. ఒక్క అణువంత కూడ అటుగాని, ఇటు గాని అడుగు వేయడానికి ప్రయత్నించకుము.

### అహ్మదియ్యా జమాఅత్ స్థాపన ఉద్దేశం:-

మొత్తానికి మున్ఇమ్ అలైహిం ప్రజలలో ఏ ఏ మహాత్యములు ఉన్నాయని సిరాతల్లజీనా అన్అమ్త అలైహిం (ఫాతిహా:7)లో ఏ విధముగానైతే అల్లాహ్ తాలా తెల్పినాడో వాటిని సాధించుకోవడమే ప్రతి మానవుని జీవిత లక్ష్యము కావలెయును. మన జమాఅత్ సభ్యులు ఇటువైపు ప్రత్యేకమైన శ్రద్ధను కనబర్చవలెను. ఎందుకనగా అల్లాహ్ తాలా ఈ పరంపరను స్థాపించి, తద్వారా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తయారు చేసినటు వంటి సమాజంను మరల తయారు చేయాలని భావిస్తున్నాడు. ఫలితముగా చివరి కాలంలో ఈ సమాజం పవిత్ర ఖుర్ఆన్ మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతకు, వైభవానికి సాక్ష్యముగా నిలుచుదురు గాకా!.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 323, ప్రచురణ ఖాదియాన్ 2018).

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### యాచించడం ఉత్తమం కాదు :-

(1469) హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు. అన్సార్లలో కొందరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఏదో అడిగారు. హుజూర్ (స) కూడ వారికి దానిని ఇచ్చారు. మరల వారు ఏదో అడిగారు. హుజూర్ (స) అప్పుడు కూడ వారికి దానిని ఇచ్చారు. మరల వారు హుజూర్ (స) ఏదో అడిగారు. హుజూర్ (స) మరల వారికి దానిని ఇచ్చారు. అలా హుజూర్ (స) వద్ద ఉన్నదంతయు అయిపోంది. అప్పుడు హుజూర్ (స) వారితో ఇలా అన్నారు. నా వద్ద ఉన్న సంపదను నేను మీ నుండి దాచలేను.కాని ఎవరైతే ఇతరులను యాచించ కుండా ఉంటారో అల్లాహ్ తాలా కూడ వారిని కాపాడుతాడు. ఎవరైతే ఈ ప్రాపంచిక ధనము పట్ల విముఖతను చూపుదురో అల్లాహ్ తాలా కూడ వారికి విముఖత కల్గునంతగా అనుగ్రహించును. ఎవరైతే తమ మనో కోరికలను బలవంతముగా అదుపు చేసుకొనుటకు ప్రయత్నిస్తారో అల్లాహ్ తాలా కూడ వారికి వారి సహనంనకు తగినట్లుగా ప్రతిఫలమును అందించును. సహనంను మించిన పెద్దది, విశాలమైనది, ఉత్తమమైన అనుగ్రహం మరొకటి లేదు.

(1470) హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నా ప్రాణాలు అరచేతిలో ఉన్నటు వంటి దేవుని ప్రమాణం! మీలో ఎవరైన ఒక త్రాడును తీసుకొని తమ వీపుపై వంట చెరుకును మోసుకొని వచ్చి (విక్రయించి) నచో అది ఒకరి ముందు నిలబడి అడుక్కొవడం కంటే చాలా ఉత్తమం. వీలుంటే అతడు ఇవ్వవచ్చును లేదా ఇవ్వక పోవచ్చును.

(సహీ బుఖారి, కితాబుల్ జకాత్ సంపుటి 3, ప్రచురణ 2008).

---

ఈ సంచికలో ..........
హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం నగదు బహుమానం పుట 2లో.
జుమా ప్రసంగం 03 సెప్టెంబర్ 2021 పుట 3లో.
ముఖ్యమైన ప్రశ్నలు- సమాధానాలు పుట 10లో
హుజూర్ అన్వర్ ఆన్లైన్ సమావేశాలు పుట 11లో
హుజూర్ అన్వర్ పర్యటనల నివేధిక పుట 12 లో.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

لَا اِلٰہَ اِلَّا اللّٰہُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰہِ

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బహుమాన చాలెంజ్

**ప్రతి శత్రువును పోటికి పిలిచాము మేము**

اِنَّ السُّمُوْمَ لَشَرُّ مَا فِی الْعَالَمِ ۞ شَرَّ السُّمُوْمِ عَدَاوَةُ الصُّلَحَاءِ

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బహుమాన చాలెంజ్‌ను మేము వారి రచనలో ఒకటైన "సిరాజే మునీర్ "రూహాని ఖజాయిన్ సంపుటి 12 నుండి ప్రవేశపెట్టుచున్నాము. క్రైస్తవులు ముగ్గురు దేవుళ్ళు అనే సిద్ధాంతంను కల్గియున్నారు. తండ్రి దేవుడే, కుమారుడు అనగా మరియమ్మ కుమారుడైన ఏసూ (అ) దేవుడే, పవిత్ర ఆత్మ దేవుడు. క్రైస్తవుల ఈ సిద్ధాంతం పట్ల అల్లాహ్ తాలా చాలా అయిష్టతను ప్రదర్శించాడు. ఎంత అయిష్టత అనగా అది మానవ స్వభావంపై చాలా ప్రభావాన్ని చూపుతుంది. అల్లాహ్ తాలా మరియం అధ్యాయములో ఈ విధముగా తెల్పినాడు. సుమారుగా (మీ సిద్ధాంతం వలన) ఆకాశం విరిగిపోయేది, భూమండలం ముక్కలు చెక్కలయ్యేది. పర్వతాలు ఇసుక వలే మారి (భూమిపై) పడిపోయేవి. ఇందుకు కారణం వారు కరుణామయుడి (దేవుని) కి కుమారుడిని అంటగట్టారు. అతడు ఒకరిని కుమారుడిగా చేసుకోవడం అనేది కరుణామయుడి (దేవుడి) వైభవానికి వ్యతిరేకమైనది. సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. "ఏసు యొక్క మహిమలు, అద్భుతాలు ఏసు దేవుడని నిరూపించునంత గొప్పవిగా ఏమి లేవు. ఏసును మహిమలను, అద్భుతాలను మించిన మహిమలు, అద్భుతాలు అల్లాహ్ తాలా నా ద్వారా బహిర్గతపర్చాడు. కావున ఏసు మహిమల ద్వారా వారు దేవుడు అని నిరూపించు ప్రక్రియ వ్యర్థమైన ప్రక్రియ". అంతేగాకా హుజూర్ (అ) ఈ క్రమంలోనే ఎంతో గొప్ప బహుమాన చాలెంజ్‌ను అనగా " క్రైస్తవులలో ఒకవేళ ఏ ఒక్కరైన ఏసు దేవుడని నిరూపించుటకు ఆధారముగా చూపు మహిమలు నా మహిమలు, అసాధారణమైన మహత్యముల కంటే గొప్పవని, అధికమైనవని నిరూపించినచో నేను వారికి 1000 రూపాయల బహుమానంను అందిస్తాను. " అని ప్రకటించారు. కావున ఈ సంచికలో మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్థానము, వైభము, వారి (అ) అద్భుతాలు, చిహ్నాలు, వారి దైవ శక్తి ముందు హజ్రత్ మసీహ్ నాస్రి అలైహిస్సలాం స్థాయి వైభవము, వారి (అ) అద్భుతాలు, మహిమలు మరిము వారి దైవ శక్తిని గూర్చి సయ్యదినా హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశాల ఆధారముగా మీ ముందు ప్రస్తావించెదము.

**హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం గారి అద్భుతాలు:-**

ఇంజీల్‌లో పేర్కొనబడిన హజ్రత్ మసీహ్ (అ) అద్భుతాలు నిజానికి కథలు, గాథల రూపంలోనే గాకుండా వాస్తవాన్ని మించిన రీతిలో ఉన్నాయి. వాటిపై తలెత్తునట్టి అనుమానాలు, అపోహలను పూర్తి స్థాయిలో దూరం చేసి వాస్తవాన్ని చూపించడం కూడ చాలా కష్టతరమవుతుంది. ఇంజీల్‌లో హజ్రత్ ఏసుకు ఆపాదిస్తూ పేర్కొన్న మహిమలను ఒకవేళ కొద్ది సమయైన మనం నమ్మినచో వారు అంధులను, కుంటివారిని, మూగవారిని తాకగానే వారు స్వస్థత పొందునట్టి మహిమలలో అధిక శాతం గొప్పలు చేప్పుకోవడమే కనిపిస్తుంది. ఒకవేళ ఆ మహిమలు నిజముగానే జరిగాయని భావించిన, లేకా వాటికి మరేలాంటి భావాలను ఆపాదించకున్న ఈ మహిమల ద్వారా హజ్రత్ మసీహ్ వైభవము బహిర్గతం కావడంలేదు. ఇందుకు కారణం ఇంజీల్‌లో పేర్కొనబడినట్లుగా ఆ కాలంలో ఒక చెరువు ఉన్నది. ఆ చెరువులో ఇలాంటి రోగులు ఒక మునక మునిగిన కూడ వారికి ఇట్టి రోగాల నుండి వెంటనే పూర్తి స్వస్థత లభించేది. ఇదియే గాకుండా ఆ కాలాన్ని క్షుణ్ణముగా పరిశీలించినచో ఇలాంటి రోగాలను దూరం చేయుటకు ఒక వైద్య విధానం ఉండేదని తెలుస్తుంది. అలాంటి విధానం పట్ల నేటి కాలపు ప్రజలు కూడ చాలా ఆసక్తిని కనబర్చుతున్నారు........ ఇలాంటి విధానాలు ప్రవక్తల ప్రవక్తుత్వంలో భాగం కాదు. ఒక విధముగా చెప్పదలచినచో ఇలాంటి విధానాల ద్వారా స్వస్థతను కల్గించుటకు అతడు సత్పుర్షుడు కూడ కావలసిన అవసరమే లేదు. ఈ వైద్య విధానాలు పూర్వ కాలం నుండి కొనసాగుతూనే వస్తున్నాయి. ముసల్మానులలో కూడ కొందరు ............ఇలాంటి వైద్య విధానాలలో కూడ పేరు ప్రతిష్టలను సాధించారు. ఎంత గొప్ప పేరు ప్రతిష్టలనగా వారి కాలంలో వారిని మించిన వారు మరెవరు లేనంతగా సాధించారు. (ఏక్ ఈసాయికి, తీన్ సవాల్ అవుర్ ఉన్‌కే జవాబాత్, రూహాని ఖజాయిన్ సంపుటి 4, పుట450).

**ఒకవేళ దేవుని సహకారం మసీహ్ ఇబ్నే మరియం కంటే ఎక్కువగా నాకు అందనిచో నేను అసత్యుడను.**

వారు అన్యాయముగా తమ మనస్సులో దేవునికి కుమారుడు, కుమార్తెలను కల్పించి పెట్టుకున్నారు. ఇబ్నే మరియం ఒక సాధారణమైన మానవుడు అనే విషయాన్ని వారు మరిచిపోయారు. ఒకవేళ దేవుడు కోరుకున్నచో ఈసా ఇబ్నే మరియంను పోలిన మరొకరిని కూడ పుట్టించును. లేదా అంతకన్న గొప్ప వ్యక్తిని పుట్టించవచ్చును. కాని దేవుడు ఏకేశ్వరుడు, అతని దైవత్వంలో మరెవరికి భాగస్వామ్యం లేదు. అతడు మరణం, జననం వంటి వాటికి అతీతుడు. అతనికి సాటి మరెవరు కూడ లేరు. ఏసు తన సామీప్యం మరియు వైభవరీత్య ఒంటరివాడే, అతనికి కూడ సాటి ఎవరు లేరు అని క్రైస్తవులు చేసే వాధనలను దేవుడు ఖండిచాడు. అందుకే చూడండి! నేను అతని వలే మరొకరిని పుట్టిస్తాను. ఇతని కంటే అతడు చాలా గొప్ప వాడగును అని దేవుడు తెల్పుచున్నాడు. అతడే గులామే అహ్మద్. అనగా అహ్మద్ సేవకుడు.

అహ్మద్ ఇచ్చునట్టి పానియం జీవితాన్ని ప్రసాదిస్తుంది – "అహ్మద్" ఎంతో ప్రియమైన నామము.

లక్షల కొలది ప్రవక్తులు ఉన్నా కూడ ఓ దేవుడా! – అందరి కన్న గొప్ప స్థాయిని అహ్మద్ కల్గియున్నాడు.

అహ్మద్ తోటలో నుండి మేము ఫలములను తిన్నాము – అహ్మద్ వాక్యములే నా పూలతోట.

మరియమ్మ కుమారుడి ప్రస్తావనను వదిలివేయుము – అతని కన్న గొప్పవాడిగా "అహ్మద్" (అనే) సేవకుడు ఉన్నాడు.

ఇవి కవిత్వపు పలుకులు కావు. వాస్తవాలు. ఒకవేళ అనుభవ పూర్వకముగా చూసినచో దేవుని సహకారములు మరియమ్మ కుమారుడైన ఏసు కంటే ఎక్కువగా నాకు అందనిచో నేను అసత్యుడను.

(దాఫిఉల్ బలా, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 240).

**అహ్మద్ (స) గారి ఎంతో చిన్న స్థాయి సేవకుడితో పోటి పడని క్రైస్తవుల మసీహ్ ఏ విధముగా దేవుడు కాగాలడు.**

మీరు ఖచ్చితముగా తెలుసుకోవలసిన విషయమేమనగా, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గాకుండా నేటి కాలంలో మీకు ఈ మసీహ్ తప్ప మరెవరు కూడ సిఫారిస్సు చేయువారు లేరు. ఈ సిఫారిస్సు చేయువ్యక్తి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వేరుకాదు. వాస్తవానికి చూసినచో ఈ సిఫారిస్సు నిజానికి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సిఫారిస్సుయే అనబడుతుంది. ఓ క్రైస్తవ మిష్నరీలారా! ఇకపై మీరు మసీహ్‌యే మా దేవుడు అని పలుకకుము. జాగ్రతగా చూడండి. నేడు మీ మధ్యలో కూడ ఒక మసీహ్ ఉన్నాడు. అతడు మీ మసీహ్ కంటే చాలా గొప్పవాడు. ఓ షియ్యా వర్గీయులారా! మీ వర్గానికి హుస్సైన్‌యే మూలపురుషుడని మీరు భ్రాంతి చెందకండి. ఎందుకనగా నేను మీకు తెల్పు నిజమేమనగా, నేడు మీ మధ్యలో కూడ ఒక వ్యక్తి ఉన్నాడు. ఇతడు ఆ హుస్సైన్ కన్న గొప్పవాడు. ఒకవేళ నేను నా వైపు నుండి ఈ ప్రకటనలు చేయుచున్నచో నేను అబద్ధీకుడిని అవుతాను. కాని నేను నా ప్రకటనలకు తోడుగా దేవుని నుండి సాక్ష్యాలను చూపినచో మీరు దేవునితో పోరాడకండి. ........నేను స్వచ్ఛమైన సిఫారిస్సు చేయువాడను. నేను ఆ మహోన్నత సిఫారిస్సుచెయ్యి మహోన్నతుని ప్రతి చాయను. అతని ప్రతి రూపాన్ని. వారిని ఆ కాలపు అంధులు స్వీకరించలేక పోయారు. వారిని చాలా అవమానించారు. అనగా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంను. అందుకే అల్లాహ్ తాలా ఆ పాపమునకు ప్రతీకారంను నేటి కాలంలో ఫాద్రీల నుండి ఒకే ఒక పదముతో తీసుకున్నాడు. ఎందుకనగా, క్రైస్తవ మిష్నరీలు ఏసును దేవుడిగా మలిచారు. మన ప్రాణ సమానులైన మన ప్రియతమ నాయకున్ని, నిజమైన సిఫారిస్సు చేయు మహోన్నతున్ని దూషించారు. దుర్భాష పూరిత పుస్తకాలతో భూమండలాన్ని అపవిత్రం చేశారు. అందుకే వారు దేవుడిగా భావించుకునే మసీహ్‌కు భిన్నముగా ముస్లిం సమాజానికి కూడ దేవుడు మసీహ్ మౌవూద్‌ను పంపాడు. వీరు తన వైభవ రీత్య గత మసీహ్ కంటే ఎన్నో రేట్లు గొప్పవారు. ఆ దేవుడే ఈ రెండవ మసీహ్‌కి "గులామే అహ్మద్" అని నామకరణం చేశాడు. తద్వారా అహ్మద్ (స) గారి ఎంతో చిన్న స్థాయి సేవకుడితో పోటి పడని క్రైస్తవుల మసీహ్ ఏ విధముగా దేవుడు కాగాలడు అని చాటి చెప్పాలనుకున్నాడు. అనగా అతడు తన సామిప్యత మరియు సిఫారిస్సుల స్థాయిలో అహ్మద్ యొక్క శిష్యుని కంటే తక్కువ స్థాయిలో ఉన్నచో మరెలా మసీహ్‌గా పిలిపించుకోగలడు. ఓ మిత్రులారా! ఇది కోపగించుకొను సమయం కాదు. ఒకవేళ మసీహ్ మౌవూద్ పేరుతో పంపబడిన ఈ అహ్మద్ యొక్క శిష్యుడిని మీరు మీ మొదటి మసీహ్ కంటే గొప్పవారిగా భావించకుండా మీ మొదటి మసీహ్‌యే మూలకారకుడు, సిఫారిస్సు చేయువారని భావించినచో మీరు మీ వాగ్దానాలకు ఆధారాలను చూపించండి. (దాఫిఉల్ బలా, రుహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 233)

# జుమా ప్రసంగము

ఒక వజ్రం మన నుండి దూరమైనది. అల్లాహ్ తాలా ఇలాంటి విధేయులను, ఖిలాఫత్ పట్ల స్వచ్ఛత కల్గినవారిని, ఆప్యాయత కల్గినవారిని, ధర్మమునకు ప్రాపంచంపై ప్రాధాన్యతను ఇచ్చేవారిని అధికముగా జమాఅత్‌కు అనుగ్రహించుగాకా!.

మనకు అతి ప్రియమైన బాలుడు, జీవిత సమర్పితుడు, అప్తుడైన సయ్యద్ తాలిఅ అహ్మద్ ఇబ్న్ సయ్యద్ హాషిం అక్బర్ గారు ఘానాలో అమరులైనారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

వారి మరణం మనందరిని చలింప జేసింది. ఎంతో ప్రియమైన వ్యక్తిత్వం, అంకిత స్ఫూర్తిని అర్థం చేసుకున్న, తాను చేసిన వాగ్దానంను నిజముగా నెరవేర్చిన వారు తాలిఅ.

ఈ దుర్ఘటన తరువాత అల్లాహ్ తాలా ఇలాంటి అభిమానులను అధిక సంఖ్యలో పుట్టించాలని నేను అల్లాహ్ తాలాతో దుఆ చేస్తున్నాను.

ఓ ప్రియమైన తాలిఅ ! నేను నీకు తెల్పుచున్నాను. నీవు వ్రాసిన పద్యపు చివరి పదాలు వ్రాయక ముందే నీకు ఖిలాఫత్ పట్ల ఉన్న ప్రేమాభిమానాలను గూర్చి నాకు తెలుసు. నీవు చేసే ప్రతి పనిలో, నీ ప్రతి కదలికలో, నిలకడలో, నీ చేతిలో కెమరా ఉన్నప్పుడు మరియు నేను నీ ముందు నిలబడినప్పుడు , నీ చేతిలో కెమరా లేకుండా నీవు నన్ను కలిసినప్పుడు కూడ, వ్యక్తిగతంగా, కార్యాలయపు పనుల మీద ఎప్పుడు కలిసిన కూడ నీ కన్నుల వెలుగులలో ఆ అభిమానం వెలువడేది. నీ ముఖములో ఉన్న ఒక అద్భుతమైన తేజస్సులో కూడ నాకు ఆ అభిమానం కనిపించేది. మొత్తానికి అన్ని విధాలుగా, నీ ప్రతి పని ద్వారా నీకు వర్తమాన ఖలీఫా పట్ల ఉన్న ప్రేమాభిమానాలు బహిర్గతం అయ్యేవి.

ఓ ప్రియమైన తాలిఅ! నేను సాక్ష్యమిస్తున్నాను. నిశ్చయముగా నీవు నీ వక్ఫ్‌ను, నీ వాగ్దానమును నెరవేర్చుటలో ఉన్నత ప్రామాణికమును అధిరోహించావు.

అల్లాహ్ తఆలా అతని స్థాయి అంతస్థులను పెంచుతు పోవుగాక! అతనికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పాదాలలో స్థానము ప్రసాదించెనని ఆశిస్తున్నాను.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 03 సెప్టెంబర్ 2021, ( 03 తబూఖ్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ. اَلرَّحْمٰنِ الرَّحِيمِ. مٰلِكِ يَوْمِ الدِّينِ.

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ.

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ.

కొన్ని రోజుల క్రితం మనకు అతి ప్రియమైన బాలుడు, జీవిత సమర్పితుడు, అప్తుడైన సయ్యద్ తాలిఅ అహ్మద్ ఇబ్న్ సయ్యద్ హాషిం అక్బర్ గారు ఘానాలో అమరులైనారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. ఆగష్టు 23 మరియు 24 వ తేదిల మధ్య రాత్రి, ఎం.టి.ఏ టీం ఘానాలోని నార్దన్ రీజన్‌లో రికార్డింగ్ పూర్తి చేసుకొని ఖుమాసికి వస్తున్నారు. మార్గ మధ్యలో రాత్రి 7:15 నిమిషాలకు దారిదొంగలు ఫైరింగ్ చేయడం వలన టీంలో ఉన్న ముగ్గురు సభ్యులలో అప్తులైన సయ్యద్ తాలిఅ అహ్మద్ మరియు ఉమర్ ఫారూఖ్‌లు తీవ్రముగా గాయపడ్డారు. దుర్ఘటన జరిగిన నాలుగున్నర గంటల తరువాత ముందుగా పోలి క్లినిక్‌లో మెడికల్ ట్రీట్‌మెంట్ చేశారు. ఆ తరువాత టమాలే లోని పెద్ద ఆసుపత్రికి తీసుకవెళ్ళుచుండగా మార్గ మధ్యలోనే సయ్యద్ తాలిఅ అహ్మద్ మృతి చెందారు. ఎం.టి.ఏ ఇంటర్నేషనల్‌కు చెందిన ఇతర దేశాలలో బహుశా కొంత మంది సభ్యులు అమరులైనారు. కాని ఇక్కడి ప్రకారంగా చూసినచో ఇది మొదటి అమరత్వం. యు.కే కు చెందిన వాక్ఫీనే నౌలలో వీరిది మొదటి అమరత్వం.

సయ్యద్ తాలిఅ అహ్మద్ మొహతరమా అమతుల్ లతీఫ్ భేగం సాహెబా మరియు సయ్యద్ మీర్ ముహమ్మద్ అహ్మద్ గార్ల మనుమడు. (కూతురు కొడుకు). హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజియల్లాహ్ తాలా అన్హు గారి మునిమనుమడు. (కూతురి మనుమడు) అదే విధముగా హజ్రత్ డాక్టర్ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ రజియల్లాహ్ తాలా గారికి కూడ ముని మనుమడే అవుతారు. అనగా కుమారుడి మనుమడు. అదే విధముగా హజ్రత్ అమ్మాజాన్ హజ్రత్ నుస్రత్ జహాం భేగం సాహెబా గారి తమ్ముడే హజ్రత్ డాక్టర్ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్ గారు. ఈ కారణంగా కూడ హజ్రత్ అమ్మాజాన్ రజితో వారి పరంపర కలుస్తుంది. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారి వలన కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు అమ్మాజాన్ రజితో మరల వారి పరంపర కలుస్తుంది. ఈ విధముగా ఈ అప్తుడు మిర్జా గులాం ఖాదిర్ అమరుని అల్లుడు కూడ. అల్లాహ్ తాలా కృపవలన వీరు వసియ్యత్ చేశారు. నేను ముందుగా తెల్పినట్లుగా వీరు వఖ్ఫే నౌ తహ్‌రీక్‌లో కూడ పాల్గొన్నారు.

సయ్యద్ తాలిఅ అహ్మద్ బయోమెడికల్ సైన్స్‌లో డిగ్రీని పొందారు. ఆ తరువాత జర్నలిజంలో మాస్టర్ చదువారు. 2013లో జీవితాన్ని అంకితం చేశారు. వివిధ కార్యాలయాలలో పనులు చేసిన తరువాత చివరిగా ప్రెస్ & మీడియాలో వారిని నియమించడం జరిగింది. అంతకు ముందు కూడ సయ్యద్ తాలిఅ అహ్మద్ ప్రాంతీయ జమాఅత్ పరంగా కూడ ఎన్నో సేవలందించారు. ఖుద్దాముల్ అహ్మదియ్యా హార్‌టలే పూల్‌లో అత్ఫాలుల్ అహ్మదియ్యకు చెందిన తబ్లీఘ్, తాలీమ్ మరియు ఇషాఅత్‌లో సేవలందించారు. 2016లో ఎం.టి.ఏ న్యూస్‌లో పూర్తి స్థాయిలో వీరి నియామకం జరిగింది. అంతకు ముందు కూడ వీరు రివ్యూవ్ ఆఫ్ రిలీజియన్స్‌లో ఇండెక్సింగ్ మరియు టాగ్ ఎడిటింగ్ హెడ్‌గా కూడ సేవలందించారు. ఎం.టి.ఏ న్యూస్ కోసం డాక్యుమెంటరి తయారు చేసేవారు. మరో మూడు నాలుగు డాక్యుమెంటరిల కోసం పనులు చేస్తున్నారు. వారానికి చెందిన నా కార్యక్రమాలను "దిస్ వీక్ విత్ హూజూర్ " పేరుతో వారే ఇనిటేట్ చేశారు. వారే ప్రారంభించారు. చివరి వరకు మనస్సు పెట్టి ఎడిటింగ్ వంటి పనులన్ని చూసుకున్నారు. ఎం.టి. ఏ చూసేవారి కోసం ఈ కార్యక్రమము చాలా ప్రాముఖ్యతను చాటుకుంది. తాహిర్ మెగజీన్‌కు ఎడిటర్‌గా సేవలందిస్తూనే ఖుద్దాముల్ అహ్మదియ్య ఇషాఅత్ శాఖకు కూడ సేవలందించారు. జమాఅత్‌కు చెందిన అనేక పత్రికలు ఉదా॥ రివ్యూవ్ ఆఫ్ రిలీజియన్, తారీఖ్ మెగజీన్‌లకు వ్యాసాలు వ్రాసి పంపేవారు. ప్రెస్ & మీడియా కార్యాలయంలో భాగంగా నాతో పాటు అనేక దేశాలలో పర్యటించారు. ఒంటరిగా కూడ పర్యటించారు.

అప్పుడు తాలిఅకు తమ పనిని పూర్తి చేయడం కేవలం పూర్తి చేయడమే గాకుండా ప్రామాణికముగా పూర్తి చేయాలనే ఒక అసాధారణ పట్టుదల ఉండేది. ఇందుకోసం వారు ఎలాంటి ఆపదను కూడ లెక్కచేసేవారు కాదు. వారు వీరమరణం పొందిన ఘటనను చూసిన కూడ ఒక క్షణం కూడ ఆపదకు భయపడలేదనే విషయం మనకు తెలుస్తుంది. వారికి ఏదైన చింతన ఉన్నచో అది కేవలం నేను ఏ పనికోసమైతే ఇక్కడికి వచ్చానో దానిని ప్రామాణికముగా పూర్తి చేయాలనే, సమయంలో పూర్తి చేయాలనే చింతన ఒక్కటే మాత్రమే ఉండేది. అందుకోసమే ఆపద అధికముగా పొంచి ఉన్న సమయంలో కూడ వారు ప్రయాణాన్ని ప్రారంభించారు. అబూబకర్ ఇబ్రాహీం గారు టమాలే జోనల్ మిష్నరి గారు. వారు ఇలా వివరముగా తెల్పుచున్నారు. ఆగష్టు 23వ తేదినా ఎం.టి. ఏ టీం సలాగా ప్రయాణమైనది. వారు తాలిఅ తన సామాగ్రిని ప్యాక్ చేసుకోవడను చూసి సలాగా నుండి మరల తిరిగి ఇక్కడికే కదా వచ్చేది. అలాంటప్పుడు హోటల్‌ను ఎందుకు ఖాళీ చేస్తున్నారు? అని అడుగగా, అందుకు తాలిఅ సమయం చాలా తక్కువగా ఉన్నది. అందుకని నేను ఖుమాసికే వెళ్ళిపోతున్నాము అని సమాధానం ఇచ్చారు. అందుకు మౌల్వీ సాహెబ్ గారు మరల వారితో ఒకవేళ మీరు సలాగా నుండి ఆలస్యముగా వచ్చినచో రాత్రి వేళ ప్రయాణం చేయడం అంత మంచిది కాదు అని

తెలిపారు. అందుకు వారు వచ్చిన తరువాత చూద్దాం, మంచిది అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత మరల తాలిఅ నేను సెరలేవన్‌కు కూడ వెళ్ళాలి. నాకు రెండు రోజుల సమయం మాత్రమే ఉన్నది. ఖుమాసి మరియు అక్రాలో అనేక మంది సేవలందించువారు ఉన్నారు కావున నేను ముందుకు వెళ్ళాలి, కాని మీరు కూడ సలహా ఇస్తున్నారు కావున వచ్చిన తరువాత ఆలోచిస్తాను అని వారికి సమాధానం ఇచ్చారు. మొత్తానికి వారు సలిగా నుండి తిరిగి వచ్చిన తరువాత ముందుకు వెళ్ళిపోవాలని నిశ్చయించుకున్నారు. ఆపై ప్రయాణం ప్రారంభించారు. ఖుమాసికు తిరిగి వెళ్ళిపోయారు. 6:45 నిమిషాలకు నమాజ్ చదువుకుందాం అని తాలిఅ ఉమర్ ఫారూఖ్‌కు సూచించగా, వారందరు సామూహికముగా మఘ్‌రిబ్ మరియు ఇషా నమాజ్‌లను చదివారు. ఆ తరువాత వారు సలాగా మరియు టమాలే లో రికార్డు చేసిన ఫైల్స్ ఎక్కడ కరెప్ట్ అవుతాయో అనే భయంతో వారు ప్రయాణంలో కూడ తమ ల్యాప్‌టాప్‌లో ఆ రికార్డింగ్‌లను భద్రపర్చడం మొదలు పెట్టారు. ప్రయాణంలో వారు ఈ పనినే చేస్తున్నారు. సమయం వృధా చేయడాన్ని వారు ఏ మాత్రం సహించేవారు కాదు. అంతేగాకుండా జమాఅత్ సామాగ్రిని కూడ చాలా జాగ్రతగా చూసుకోవాలనే ఆందోళన కూడ ఉండేది. చాలా ఖరీదైన సామాగ్రి. కావున ఎక్కడ పాడైపోతాయో అని భయపడేవారు.

ఆ తరువాత మరల వారు ఇలా తెలిపారు: పోలిసులు తెల్పిన ప్రకారం ఎం.టి.ఏ వాహనం మపాహా జంక్షన్‌కు చేరుకుంటున్న తరుణంలో దోపడి దొంగలు వారిపై ఫైరింగ్ చేశారు. ఫలితముగా టీంకు చెందిన వారు ముందుగా తెల్పినట్లుగానే ఇద్దరు సభ్యులు తీవ్రముగా గాయపడ్డారు. వారి డ్రైవర్ ఇలా చెప్పాడు. ఒక వాహనం మా వాహనానికి ఎదురుగా వచ్చింది. ఆ డ్రైవర్ నాకు దొంగలను గూర్చి సంకేతాలు ఇచ్చాడు. కాని ఆ సైగలను నేను అర్థం చేసుకోలేక పోయాను. మొత్తానికి ఒక్కసారిగా దొంగలు ముందకు వచ్చినప్పుడు రాత్రిపూట వాహనపు హెడ్‌లైట్ వెలుగులో వారు నాకు కనిపించారు. వారిని చూడగానే నేను గట్టిగా కలిమాను చదివాను. కాని అంతలోనే దొంగలు ఫైరింగ్ ప్రారంభించారు. సయ్యద్ తాలిఅ అహ్మద్ వాహనపు వెనుక భాగంలో కూర్చొని ఉన్నారు. ఫైరింగ్ శబ్దాలు వినగానే దోపడి దొంగలు ఎదురుపడ్డారు, వారే ఫైరింగ్ చేస్తున్నారు అని వారు కూడ అర్థం చేసుకున్నారు. ఉమర్ ఫారూఖ్ గారు ఇలా తెలిపారు. ఫైరింగ్ చేయడం వలన నా కాలు తొడ భాగంలో బుల్లెట్ దిగింది. కాని నాకు ఆ బుల్లెట్ దిగిన విషయం తెలియలేదు. ఫైరింగ్ చేసిన తరువాత దొంగలు కొద్దిసేపు మౌనంగా ఉండిపోయారు. వీరు కూడ నిశబ్ధముగా కూర్చుండిపోయారు. మొత్తానికి మరల వారు ఇలా తెలిపారు. కొంత సమయం తరువాత దొంగలు టార్చి లైట్ తీసుకొని మా వద్దకు వచ్చారు. డ్రైవర్‌ను నన్ను క్రిందికి దించారు. మా వద్ద ఉన్న ఫోన్‌లు మరియు నగదును వారికి మేము అప్పగించాము. వారు మమ్ములను రోడ్డుపై పడుకోబెట్టి తన్నినారు, గుద్దినారు. నా తలపై బలంగా కర్రతో కొట్టారు. ఫలితముగా రక్తం కారసాగింది. ఆ స్థితిలో కూడ నాకు తాలిఅను గూర్చి ఆందోళనయే ఎక్కువగా ఉండెను. ప్రస్తుతానికి వీరు కూడ అనారోగ్యముగానే ఉన్నారు. బుల్లెట్లు తగిలాయి. తల కూడ గాయమైనది. అల్లాహ్ తాలా వారికి స్వస్థతను చేకూర్చుగాకా! వారి కోసం దుఆ కూడ చేయండి. ఆ తరువాత అబ్దుర్రహ్మాన్ మరియు ఉమర్ ఫారూఖ్ డ్రైవర్ వారు ఇలా తెలిపారు. మొత్తానికి మాతో వారు ఇలా వ్యవహరించారు. ఆ తరువాత దొంగలు మమ్ములను దోచుకొని అక్కడి నుండి వెళ్ళిపోయారు. అప్పుడు మేము శక్తిని ధైర్యాన్ని కూడగట్టుకొని నిలబడి వాహనం వద్దకు వెళ్ళిచూడగా, తాలిఅ నడుముకు కుడివైపు బుల్లెట్ దిగింది. లోతుగా వెళ్ళిపోయింది. అందువలన వాహనంలోనే చాలా రక్తం కారిపోయింది. మెడికల్ రిపోర్ట్ ప్రకారం కూడ ఈ గాయమే వారి ప్రాణాలను తీసుకున్నది అని తెలిసింది.

మొత్తానికి ఘటన జరిగిన తరువాత అక్కడి నుండి వెళ్ళుచున్న ఒక బస్సులో వారందరిని బోపేలో ఉన్నటు వంటి పోలి క్లినిక్‌కు తీసుకవెళ్ళగా అక్కడ కొంత ట్రీట్‌మెంట్ చేశారు. అక్కడి డాక్టర్లు వారిని టమాలే టీచింగ్ ఆసుపత్రికి తీసుకవెళ్ళాలని సూచించారు. కాని మార్గ మధ్యలోనే వారు మృతి చెందారు. ఆసుపత్రికి చేరుకున్న తరువాత వారు మృతి చెందినట్లు నిర్ధారించడం జరిగింది. ఉమర్ ఫారూఖ్ గారు ఇలా తెలిపారు. తాలిఅ తల నా తొడపైనే ఉన్నది. ఆ స్థితిలో కూడ వారు పదే పదే మనకు జరిగిన సంఘటన గూర్చి హుజూర్ కు సమాచారం అందినదా?, దుఆ చేయమని చెప్పారా? అని అడుగసాగారు. మరలవారు ఇలా తెల్పినారు. ఆ దుర్ఘటన వలన మేము చాలా భయభ్రాంతికి గురైనాము. చాలా ఆందోళనకు గురైనాము. ఇంకా మాకు భయము భయముగానే ఉన్నది. మమ్ములను ఆసుపత్రికి తీసుకవెళుచున్న సమయంలో సయ్యద్ తాలిఅ గారు మాతో ఇలా అన్నారు. ఫైరింగ్ జరుగుతున్న సమయంలోనే ల్యాప్‌టాప్‌ను మరియు ఇతర ముఖ్యమైన వస్తువులను వెనుక భాగంలోని సీటు క్రింద దాచాను. అక్కడ అవి జాగ్రతగా ఉన్నాయి. అక్కడి నుండి వాటిని తీసుకోండి. ఆ తరువాత తాలిఅ నాతో ఫోన్‌లు, కెమరాలను గూర్చి అవన్ని సురక్షితముగానే ఉన్నాయా? అని అడిగారు. ఎందుకనగా రికార్డింగ్ మొత్తం వ్యర్థమైపోదు కదా! అనే ఆందోళన వారికి ఉన్నది. అందుకు నేను అల్లాహ్ తాలా అనుగ్రహం వలన సామాగ్రి అంతయు సురక్షితముగానే ఉన్నది అని సమాధానం ఇచ్చాను.

వారికి జమాఅత్ వస్తువులు మరియు సామాగ్రిని గూర్చిన చింతనయే ఎక్కువ గలదు. జమాఅత్ చరిత్రను భద్రపర్చాలని వారు చేసిన కృషి ఎక్కడ వ్యర్థమైపోతుందో అనే ఆందోళనయే వారికి అధికముగా ఉన్నది. మరల వారు ఇలా తెలిపారు. 9 గంటల నుండి 9:30ల మధ్యలో వారి పరిస్థితి ప్రమాదకరంగా మారిపోసాగింది. ఆ కారణం చేతనే వెంటనే వారిని వేరొక ఆసుపత్రికి చేర్చాలని పోలి క్లినిక్ వారు నిర్ణయించుకున్నారు. నేను ముందుగా తెల్పినట్లుగా వారిని టమాలే ఆసుపత్రికి తీసుకవెళ్ళుచున్నారు. మార్గ మధ్యలోనే వారు మృతి చెందారు. ఆంబులెన్స్‌లో అత్యవసర సామాగ్రి కూడ లేకుండెను. ఆయా దేశాలలో కొన్ని సందర్భాలలో ఇలాంటి పరిస్థితులు కూడ ఎదురవుతాయి. ఆంబులెన్స్ దొరకడానికి కూడ చాలా సమయం పట్టింది. అప్పటికే చాలా రక్తం కారిపోయింది. మొత్తానికి అల్లాహ్ తాలా ఆకాంక్ష మేరకే చివరికి సంభవించినది. ఉమర్ ఫారూఖ్ గారు మరల ఇలా తెలిపారు:. మేము గాయాలతో ప్రయాణం చేస్తున్న సమయంలో సయ్యద్ తాలిఅ గారు నాతో ఇలా అన్నారు.

టెల్ హుజూర్ దట్ ఐ లవ్ హిమ్ అండ్ టెల్ మై ఫ్యామిలి దట్ ఐ లవ్ దెమ్.

ఉమర్ ఫారూఖ్ గారు మరల ఇలా తెలిపారు. కొంత సమయం తరువాత తాలిఅ అహ్మద్ మరల స్పృహలోకి వచ్చారు. అప్పుడు కూడ ఈ పదాలనే పలికారు. ఇలా అనేక సార్లు పలికారు. ఆ తరువాత వారు నాతో " మీరు మమ్ములను చాలా జాగ్రతగా చూశారు. అన్ని రకాల సహాయాన్ని అందించారు. అందుకుగాను నేను మనస్ఫూర్తిగా మీకు కృతజ్ఞతలు తెల్పుచున్నాను" అని అన్నారు. మరల ఉమర్ గారు ఇలా తెలిపారు. నేను వారికి చాలా వరకు ధైర్యాన్ని చెప్పాను. కాని వారి పరిస్థితి క్షణం క్షణం క్షీణిస్తూనే పోతుంది. పరిస్థితి ఏ స్థాయికి చేరిందనగా నేను వారిని మాట్లాడించాలని ప్రశ్నలు అడుగుచుండగా వారు మాట్లాడలేక తమ చేతి పిడికలిని భిగించి చూపుడు వ్రేలును పైకి చూపిస్తూ అంత బాగానే ఉన్నది అని సైగా చేశారు. అందువలన నాలో ఇంకా భయం పెరిగింది. ఆ తరువాత వారు వేగంగా శ్వాస తీసుకున్నారు. ఆ తరువాత అంత నిశబ్ధం. మేము ఏది జరుగకూడదని భయపడ్డామో అదే జరిగిందని మేము అర్థం చేసుకున్నాము. మరల ఇలా తెలిపారు. డ్రైవర్ మరియు మేల్ నర్స్ ప్రాంతీయ భాషలో మాట్లాడుకుంటున్నారు. కావున వారు నాకు తెలియకుండా దాచుతున్నారని నాకు అర్థమైపోయింది. కాని వాస్తవమేమనగా సయ్యద్ తాలిఅ అహ్మద్ మృతి చెందారు. మొత్తానికి నేను ముందుగా తెల్పినట్లుగా టమాలే చేరుకున్న తరువాత రాత్రి 1:49 నిమిషాలకు ఆసుపత్రి వారు మృతిని అధికారికంగా ప్రకటించారు. ఈ వార్త విని టమాలే జమాఅత్ సభ్యులు శోఖ సముద్రంలో మునిగిపోయారు. ఎందుకనగా కొన్ని గంటల క్రితమే వారు ఎంతో సంతోషముగా, ఆనందముగా వారికి వీడుకోలు పలుకుతూ సాగనంపారు. మొత్తానికి ఇది వారి వీరమరణంకు చెందిన వివరణ్మాత ఆంశం.

ఒక వజ్రం మన నుండి దూరమైనది. అల్లాహ్ తాలా ఇలాంటి విధేయులను, ఖిలాపత్ పట్ల స్వచ్ఛత కల్గినవారిని, ఆప్యాయత కల్గినవారిని, ధర్మమునకు ప్రాపంచంపై ప్రాధాన్యతను ఇచ్చేవారిని అధికముగా జమాఅత్‌కు అనుగ్రహించుగాకా!. కాని వారి మరణం మనందరిని చలింప జేసింది. ఎంతో ప్రియమైన వ్యక్తిత్వం, అంకిత స్ఫూర్తిని అర్థం చేసుకున్న, తాను చేసిన వాగ్దానంను నిజముగా నెరవేర్చిన వారు తాలిఅ. అతనిని చూడగా నాకు ఆశ్చర్యమేస్తుంది. ఇప్పటికి ఆశ్చర్యపోతున్నాను. ప్రపంచం కోసం ప్రాకులాడే ఈ సమాజంలో పుట్టి పెరిగిన ఈ బాలుడు ఎంతో గొప్పగా తన అంకిత స్ఫూర్తిని అర్థం చేసుకున్నాడు. ఆపై ఆ స్ఫూర్తిని నెరవేర్చాడు. ఎంత గొప్పగా నెరవేర్చాడనగా, స్ఫూర్తి ప్రామాణికాన్ని ఉన్నత స్థాయికి చేరునట్లు నెరవేర్చాడు. చరిత్రను తెలుసుకోవడానికి గాని, వారి త్యాగాల పట్ల ఆశ్చర్యమును వ్యక్తపర్చడానికి గాని గాకుండా వాటిని తన జీవితంలో భాగంగా చేసుకోవడానికి వారు మహోన్నతుల ఘటనలను చదివేవారు.

ఖిలాఫత్ పట్ల విధేయత, స్వచ్ఛతను గూర్చి ఎంతటి అవగాహన ఉన్నదనగా, అలాంటి వారు చాలా తక్కువగా ఉంటారు. ఎంత గొప్ప అవగాహనను కల్గియున్నారనగా, నిగూఢ ధార్మిక పరిజ్ఞానంను కల్గియున్నవారు కూడ అంతటి అవగాహనను కల్గిలేరనిపిస్తుంది. కొన్ని సందర్భాలలో అంతటి విజ్ఞానం ఉన్నవారిలో గర్వముతో కూడిన దుర్వాసన వస్తుంటుంది. ఒక విధముగా చెప్పదలచినచో మేము ఖిలాఫత్ స్థానమును, ఖిలాఫత్ పట్ల విధేయతను గూర్చిన ప్రమాణికము పట్ల అవగాహన కల్గియున్నామని భావించేవారు కూడ సరిగా గుర్తించలేరు. వారు ఖిలాఫత్ పట్ల గల విధేయతను ఎంతగా చూపినారనగా, చావు బ్రతుకులో కొట్టుమిట్టాడుకుంటున్న సమయంలో కూడ అతని చివరి పదాలు వర్తమాన ఖలీఫా పట్ల ప్రేమ, విధేయతతో కూడిన ఆలోచనలతో నిండియున్నాయి. తన పిల్లలు, కుటుంబ సభ్యులు అందరికి

గుర్తుకు వస్తుంటారు. కాని ప్రతీసారి, పదే పదే తమ పిల్లలు మరియు కుటుంబ సభ్యుల కంటే ముందే వర్తమాన ఖలీఫా పట్ల ప్రేమను వ్యక్త పర్చు ఆలోచనలు బహుశా కొందరికే వస్తుంటాయి కావచ్చును.

సుమారు 2, 3 సంవత్సరాల క్రితం ఒక పద్యాన్ని వ్రాసారు. ఆ పద్యాన్ని వారు తన మిత్రునికి ఇచ్చారు. దీనిని నీ వద్దనే దాచుకొనుము, ఎవరికి చూపించకుము అని కూడ చెప్పారు. ఆ పద్యము ఖిలాఫత్ పట్ల గల ప్రేమాభిమానాలను వ్యక్తపర్చుతూ వ్రాయడం జరిగింది. వారు ఆ పద్యాన్ని నేను ఖలీఫాను అందరి కంటే ఎక్కువగా ప్రేమిస్తున్నాను అనే పదాలతో ప్రారంభించి, నాకు ఖలీఫా పట్ల ఉన్న ప్రేమాభిమానాలు వారికి ఎన్నడు తెలియవు అనే పదాలతో ముగించారు. కాని ఓ ప్రియమైన తాలిఅ ! నేను నీకు తెల్పుచున్నాను. నీవు వ్రాసిన పద్యపు చివరి పదాలు వ్రాయక ముందే నీకు ఖిలాఫత్ పట్ల ఉన్న ప్రేమాభిమానాలను గూర్చి నాకు తెలుసు. నీవు చేసే ప్రతి పనిలో, నీ ప్రతి కదలికలో, నిలకడలో, నీ చేతిలో కెమరా ఉన్నప్పుడు మరియు నేను నీ ముందు నిలబడినప్పుడు , నీ చేతిలో కెమరా లేకుండా నీవు నన్ను కలిసినప్పుడు కూడ, వ్యక్తిగతంగా, కార్యాలయపు పనుల మీద ఎప్పుడు కలిసిన కూడ నీ కన్నుల వెలుగులలో ఆ అభిమానం వెలువడేది. నీ ముఖములో ఉన్న ఒక అద్భుతమైన తేజస్సులో కూడ నాకు ఆ అభిమానం కనిపించేది. మొత్తానికి అన్ని విధాలుగా, నీ ప్రతి పని ద్వారా నీకు వర్తమాన ఖలీఫా పట్ల ఉన్న ప్రేమాభిమానాలు బహిర్గతం అయ్యేవి. నాకు అంతటి అభిమానం బహుశా మరెవరిలోను కనిపించక పోవచ్చును. వంశీయులలో, యువకులలో ఇలాంటి అభిమానపు చాయలు నాకు ఎవరిలో కూడ కనిపించలేదు. మనస్సుల స్థితి అల్లాహ్‌కు తెలుసును. బహుశా పెద్ద వయస్సు వారిలో కూడ కేవలం ఒకరిద్దరిలో మాత్రమే అంత అభిమానం కనిపించవచ్చును. ఈ దుర్ఘటన తరువాత అల్లాహ్ తాలా ఇలాంటి అభిమానులను అధిక సంఖ్యలో పుట్టించాలని నేను అల్లాహ్ తాలాతో దుఆ చేస్తున్నాను.

తాలిఅ వ్యక్తిత్వం ఎంత గొప్పదనగా, వారు తన పద్యములో వ్రాసినట్లుగానే వారు తన అభిమానంను బయటపడకుండా దాచుకోవాలను కున్నారు. కాని దాచుకోలేక పోయారు. అల్లాహ్ తాలా ఏదో ఒక విధముగా ఆ అభిమానంను, ఆ అనుబంధమును బయటపెట్టేవాడు. అందుకే అతడు నాకు చాలా ప్రియమైన వాడైనాడు. వర్తమాన ఖలీఫా నోటి నుండి ఎప్పుడు ఏ వాక్యం వెలువడుతుందో అని ఎదురు చూసేవారు. పైగా దానికి అనుగుణముగా అనుసరించాలని చూసేవారు. కేవలం స్వయముగా అనుసరించడమే గాకుండా ఎప్పుడు ఏ విధముగా ఖిలాఫత్ స్థానమును గూర్చి ప్రపంచానికి తెలియజేయాలని ఎదురుచూస్తూ ఉండేవారు. ఖిలాఫత్‌ను కాపాడడం కోసం ప్రాణాలు అర్పించవలసిన సమయం వచ్చినచో ప్రాణాలు కూడ అర్పించుటకు సిద్ధముగా ఉండాలని చూసేవారు. పైగా తన పని పట్ల ఎంతటి మక్కువను చూపించేవారనగా, అలాంటి వారు చాలా అరుదుగా కనిపిస్తుంటారు.

తనకు ఇష్టమైన పని దొరికినందున అతడు మక్కువతో పని చేసేవారు కాదు. ప్రజలలో చాలా మందికి వారి వారి ఇషానుకూలంగా పనులు లభిస్తుంటాయి. అందకే వారు చాలా శ్రద్ధతో పని చేస్తుంటారు. కాని తాలిఅకు తన పనిపై మక్కువకు గల కారణమేమనగా ఆ పని ద్వారా ఇస్లాం మరియు హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మముపై చేయబడు ఆరోపణలు ఎదుర్కొవాలని, ఈ సందేశాన్ని ప్రపంచానికి అందజేయాలని, హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశాన్ని ప్రపంచ నలుమూలకు వ్యాపింపజేయాలనే, వర్తమాన ఖలీఫాకు సహాయకుడిగా నిలవాలని భావించినందుకే వారు ఇష్టముతో పని చేసేవారు.

హ్రజత్ ఖలీఫతుల్ మసీహు‌ర్రాబెహ్ రహ్మహుల్లాహ్ తాలాను సమాధి చేయునప్పుడు నేను మట్టి వేయడానికి ముందు సమాధికి తల వైపు నిలబడి ఉన్నాను. ఆ సమయంలో నా కుడి వైపు వచ్చి నిలబడ్డాడు. ప్రక్కన ఎవరు నిలబడ్డారో కూడ నాకు తెలియదు. కాని ఇప్పుడు ఆ ఫోటోను చూసినప్పుడు అతడు ఎవరు? ఏ సందర్భములో నిలబడ్డాడో? అన్ని గుర్తుకొచ్చాయి. కాని ఆ 13 సంవత్సరాల బాలుడు ఆ సమయంలో నేను వఖ్ఫే నౌలో ఉన్నాను. కావున ఇక నేను వర్తమాన ఖలీఫా సహాయకుడిని కావాలి, కుడి భుజాన్ని కావాలి అని బహుశా ఆ సమయంలోనే వాగ్దానం చేసుకొని ఉండవచ్చును. ఆ తరువాత వారు చాలా సంవత్సరాల తరువాత తమ విద్యను పూర్తి చేసుకొని తన వాగ్దానంను నెరవేర్చినారు. చాలా గొప్పగా నెరవేర్చినారు. నా సలహా మేరకు వారు జర్నలిజంలో ప్రవేశం పొందారు. ఆ తరువాత కోర్సును పూర్తి చేశారు. ఆ తరువాత అమరుడై ఖిలాఫత్‌కు నిజమైన సహాయకుడిని అయ్యాను అని నిరూపించుకున్నారు.

ఓ ప్రియమైన తాలిఅ! నేను సాక్ష్యమిస్తున్నాను. నిశ్చయముగా నీవు నీ వఖ్ఫ్‌ను, నీ వాగ్దానమును నెరవేర్చుటలో ఉన్నత ప్రామాణికమును అధిరోహించావు.

వర్తమాన ఖలీఫా వాక్కులను ఏ విధముగా పూర్తి చేయాలని ఎదురు చూసేవాడో. దానిని ఈ విధముగా అంచనా వేయవచ్చును. నేను కొన్ని సార్లు మురబ్బీలతో మీటింగ్ ఏర్పాటు చేసినప్పుడు మురబ్బీలు తక్కువ తక్కువలో ఒక గంటపాటు అయినా తహొజ్జుద్ నమాజ్‌ను సల్పండి అని సూచించాను. అప్పుడైన తాలిఅ కొందరు మురబ్బీలు అడిగినట్లుగా వేసవి కాలంలో రాత్రులు చిన్నవిగా ఉంటాయి కదా! ఏ విధముగా తొందరగా మేల్కొని ఒక గంటపాటు తహొజ్జుద్ నమాజ్ సల్పగలము? అని ప్రశ్నించలేదు. వారు కేవలం ఆచరించుటకు ప్రయత్నించారు. వారి మిత్రుడైన ఒక మురబ్బి వారిని ఒక రోజు అలసటతో ఉండడాన్ని చూసి, అందుకు కారణంను అడిగి తెలుసుకోగా వారు “వర్తమాన ఖలీఫా మురబ్బీలను తక్కువలో తక్కువగా ఒక గంటపాటు తహొజ్జుద్ చదవాలని సూచించారు. కావున నేను కూడ జీవితాన్ని అంకితం చేశాను కావున ఆ ఆదేశం నాకు కూడ వర్తిస్తుంది కదా! అందుకే ఈ రోజు తహొజ్జుద్ చదవడం వలన పూర్తిగా నిద్రపోలేక పోయాను. అందుకే అలసటగా ఉన్నది అని సమాధానం ఇచ్చారు. ఆ మురబ్బి నాకు ఇలా లేఖ వ్రాసారు. నాకు చాలా సిగ్గువేసింది. హుజూర్ ఆదేశం ప్రత్యక్షముగా మా కోసం. అయినా కూడ మేము సరిగా పాటించడం లేదు. కాని వారు కేవలం ఒక జీవిత సమర్పితులు అయినందున వారు చేసిన వాగ్దానాన్ని నెరవేర్చుకోవడం కోసం ఆ ఆదేశాన్ని పాటిస్తున్నారు. ఇది వారు తమ వాగ్దానాన్ని నెరవేర్చుకునే ప్రామాణికం. కావున జీవిత సమర్పితులకు కూడ వారు ఒక ఆదర్శం. అదే విధముగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వంశానికి చెందనందున ఆయా వంశీయులకు కూడ వారు విధేయత మరియు స్వచ్ఛతలో ఒక ఆదర్శంగా నిలిచారు. ఆయా ఆదర్శములకు అనుగుణముగా వారు ఏ స్థాయి మేరకు నడుచుకుంటూ హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వంశీయులమనే హక్కును ఏ విధముగా నెరవేర్చుతారో అది వారిపైనే ఆదారపడి ఉంటుంది. వంశప్రతిష్ట ద్వారా గాని, రక్త సంబంధము వలన గాని ఒకరికి గౌరవం అనేది లభించదు. ఒకవేళ ఎవరైన వారిని గౌరవించినచో అది వారి ప్రాపంచిక స్థాయిని చూసి కాదు. అలా ఎన్నడు జరుగదు. నిజమైన గౌరవం ధార్మిక సేవకులుగా మారినప్పుడే లభిస్తుంది. ధార్మికతకు ప్రపంచంపై ప్రాధాన్యతను ఇచ్చినప్పుడు లభిస్తుంది. నిజానికి చూసినచో ప్రపంచంలో కోట్లాది ప్రజలు ఆర్థిక పరంగా వారి కంటే ఎంతో గొప్ప స్థాయిలో ఉన్నారు. అదే విధముగా ప్రాపంచిక పరంగా ఉన్నత స్థితిలో లేని వారి దృష్టిలో కూడ వారికి ఎలాంటి గౌరవం లేదు. కావున నేను వంశీయులకు తెలియజేయు నదేమనగా, ఆ పరలోకం వెళ్ళిన వ్యక్తిని ఆదర్శంగా తీసుకోండి. విధేయతలో, స్వచ్ఛతలో ప్రగతిని సాధించండి. ఏ విధముగానైతే ఆ విధేయుడు తన వాగ్దానంను నెరవేర్చినాడో, ధార్మికతకు ప్రపంచంపై ప్రాధాన్యతను ఇచ్చాడో ఆ ఆదర్శమును చూడండి. ఈ నడవడికే నిజమైన గౌరవాన్ని కల్పిస్తుంది. దేవుని అనుగ్రహాన్ని కూడ సమకూర్చుతుంది. ప్రాపంచిక ఆశయాలు వంశీయులకు ఎలాంటి గౌరవాన్ని కల్పించవు. ఒకవేళ తమ ఆచరణలు సరిగా లేనిచో కేవలం ఒక మహాత్ముని కుమారుడిగా జన్మించడం, ఒక మహాత్ముని కుమార్తెగా జన్మించడం వంటివి గౌరవనీయ స్థానాన్ని కల్పించవు.

నేను ముందుగా తెల్పినట్లుగా జీవిత సమర్పితులకు కూడ వారు ఒక అద్భుతమైన ఆదర్శవంతులు. అలౌన్స్ తాక్కువగా ఉన్నది. సరిపోవడం లేదు అని ఎన్నడు ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. ఏది లభించిన కృతజ్ఞతతో జీవించేవారు. ఒకవేళ ఎక్కడి నుండైన ఎక్కువ ఆధాయం లభించినచో కృతజ్ఞతలతో మనస్సు నిండిపోయేది. ఎన్నడు కూడ నాకు ఇబ్బందులను రాకుండా చూడుము అని వారు అల్లాహ్ తాలాతో పదే పదే దుఆలు చేసేవారు. అల్లాహ్ తాలా కూడ ఎలాంటి ఆర్థికపరమైన ఇబ్బందులను రాకుండా చూసుకున్నాడు. క్రమం తప్పకుండా ఉపవాసములు ఉండేవారు. అసంఖ్యామైన ప్రత్యేక లక్షణాలు వారిలో ఉండేవి. కొందరు వారిని గూర్చి నాకు ఓదార్పు లేఖలు వ్రాస్తున్నారు. వాటిలో వారు అసంఖ్యామైన విశిష్టతలను పేర్కొనుచున్నారు. చాలా మంది తమకు చాలా దగ్గరి సన్నిహితుడని, బందువుగా వ్యవహరించేవారని వ్రాస్తున్నారు. నన్ను కూడ ఆశ్చర్యపర్చునట్టి విశిష్ట లక్షణాలు వారిలో గలవు. నేను వారి విధేయతను కొద్ది మేరకు గుర్తించాను. కాని వారి సత్కార్యములు, నిష్టాపరతల ప్రామాణికాలు చాల ఉన్నతముగా ఉన్నాయి. అందుకే నేను వారి జీవితంను గూర్చి కొన్ని విషయాలను ప్రజల పదాలలోనే మీ ముందు వినిపించడంను సబబుగా భావించాను. వాటిలో వారి శ్రీమతి, వారి తల్లిదండ్రులు, సోదర, సోదరీమణులు, బంధుమిత్రుల మనోభావాలు గలవు. కొన్నింటిలో ఇంతవరకు వెలుగుచూడని వాస్తవాలు, నిజాలు కూడ ఉన్నాయి.

రివ్యూవ్యూ ఆఫ్ రిలిజీయన్స్ ఎడిటర్ ఆమిర్ సఫీర్ గారు ఈ విధముగా వ్రాసారు: తాలిఅ 4 సంవత్సరాల వరకు రివ్యూవ్యూలో పని చేశారు. ఇండెక్సింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఆర్కాయో ట్యాగింగ్ ప్రాజెక్ట్‌లో పర్యవేక్షకుడిగా సేవలందించారు. ఇది చాలా బాధ్యతతో కూడుకున్న పని. దానిని వారు నెరవేర్చినారు. రివ్యూవ్యూ ఆఫ్ రిలీజియన్స్‌కు చెందిన 100 సంవత్సరాలకు పైబడిన ఇండెక్స్‌ను తయారు చేయడం. అనేక కేటగిరీలకు చెందిన శీర్షికలను తయారు చేయడం. వేరువేరు ఆంశాలపై వ్యాసాలను క్రమబద్ధీకరించడం. ఇది చాలా విస్తృతమైన పనితో కూడినది.

దీనిని వారు ఎంతో శ్రద్ధతో, ఆసక్తితో పూర్తి చేశారు. ఇందుకు 11 మంది సభ్యులతో కూడిన ఒక టీంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పని చాలా శ్రమతో కూడినది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ పనిని అందరు కలసి పూర్తి చేశారు. దీనిని తాలిఅ పర్యవేక్షించారు. మరల వారు ఇలా తెలిపారు. నేను నా కన్నులతో చూశాను. తాలిఅ అనేక సుగుణాలను కల్గియున్నారు. ఉపశాఖల పనులను చాలా ఉత్తమముగా నిర్వహించేవారు. సేవా చేయాలనే అభిలాష వారికి చాలా అధికముగా ఉండేది. ఆసక్తి కూడ చాలా కనబర్చేవారు. ఖిలాఫత్ పట్ల అమితమైన ప్రేమానురాగాలు, వినయ విధేయతలు ఉండేవి. మరల వారు ఇలా తెలిపారు. తాలిఅలో నేను ఒక ప్రత్యేకతను గమనించాను. ఏ ప్రాజెక్ట్‌ను అప్పగించిన కూడ క్రింది స్థాయి నుండి ఎంతో ఉత్సాహంతో, ఎంతో శ్రద్ధతో అందరికి ఆమోదయోగ్యమైన విధముగా తీర్చిదిద్దేవారు. ఎవరైన ప్రత్యేకముగా చెప్పాలి అని ఎదురుచూసేవారు కాదు. లేదా మరల గుర్తుచేయాలని ఆలోచించేవారు కాదు. పనిలో ఎంతగా లీనమయ్యే వారంటే స్వయముగా ముందుకు వచ్చి పనిని పూర్తి చేసేవారు. ధార్మిక సేవ చేయాలనే గట్టి సంకల్పముతో, స్వచ్ఛమైన మనస్సుతో పిచ్చివారిలా సేవ చేస్తారని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పిన సేవకులలో వీరు కూడ పరిగణించ బడుతారు. తాలిఅకు ప్రపంచ ఆలోచనలే ఉండేవి కావు. వారికి జమాఅత్ మరియు ఖిలాఫత్ కొరకు సేవచేయు అవకాశం ఎప్పుడు లభించిన కూడ దానిని వారు సర్వస్వముగా భావించేవారు. మరల వారు ఇలా తెలిపారు: నేను చూసిన దానిని సారంశముగా తెలుపదలచినచో అతని సర్వం ఖిలాఫత్ చుట్టూ తిరుగుతూనే ఉండేది. వర్తమాన ఖలీఫాతో ఒక వ్యక్తి గత అనుబంధము ఉండేది. కావున ఎప్పుడైన ఏదైన పని విషయంలో ఖలీఫా ఆదేశాలను తెలియజేయగా, గుణపం వలె నిలబడేవారు. కన్నులు తెరిచినవి తెరిచినట్లుగానే ఉంచేవారు. పిల్లలు కేండినీ చూసినట్లుగా చూసేవారు. ఖలీఫా ఆదేశాలు తెలియజేసినందున కృతజ్ఞతలు తెలిపేవారు. మరల ఇలా తెలిపారు. ఒక డాక్యూమెంటరి కాకుండా రెండు రెండు డాక్యూమెంటరిలలో పని చేసేవారు. ఒకేసారి రెండు రెండు డాక్యూమెంటరీలపై ఏ విధముగా పని చేయగల్గుతున్నారని నేను చాలా ఆశ్చర్యపోయేవాడిని. కొన్ని సార్లు తాలిఅ ఏ డాక్యూమెంటరి కోసం పని చేస్తున్నారో కూడ తెలిసేది కాదు. మమ్ములను సర్‌ప్రైజ్ చేసేవారు. అన్వేషించే గుణం కూడ తాలిఅలో ఎక్కువగా ఉండేది.

తాలిఅలో కనిపించే మరోక విశిష్టమైన లక్షణం ఏమిటనగా, తమ కుటుంబు సభ్యులను, బంధువు మిత్రులను ఎల్లప్పుడు జమాఅత్‌తో అనుసంధానం చేస్తూ, వారు కూడ జమాఅత్ సేవలు చేస్తుండగా చూడాలని భావించేవారు. ఎప్పుడైన నేను వారితో మీ ఫలాన బంధువు ఈ రివ్యూవ్ పనిలో ఈ విధముగా సహాయం చేశారని తెల్పినచో చాలా సంతోషించేవారు.

సదర్ ఖుద్దాముల్ అహ్మదియ్యా ఖుద్దూస్ ఆరిఫ్ గారు ఈ విధముగా తెలిపారు: నేను గమనించిన విషయమేమనగా, తాలిఅ హజ్రత్ మలిక్ గులాం ఫరీద్ గారి షార్ట్ కామెంట్రీలో కూడ గుర్తులు పెట్టారు. ఫైవ్యూ వ్యాల్యూమ్ కామెంట్రీని కూడ వారు చాలా వివరణాత్మకముగా చదివారు. అనేక సూక్తులను హైలట్ చేశారు. అదే విధముగా గుర్తులు కూడ పెట్టారు.

వారు చదివిన ఫైవ్యూ వ్యాల్యూమ్ కామెంట్రీని గూర్చి వివరణను నేను కూడ తెల్పుచున్నాను. వారు బి.ఎస్.సి చేసిన తరువాత ఒక సంవత్సరం గ్యాప్ తీసుకున్నారు. ఆ సమయంలో నేను వఖ్ఫే నౌ క్లాస్‌లలో ఆ తరువాత బహుశా నా కార్యాలయములో నన్ను కలిసినప్పుడు కూడ ఫైవ్యూవ్యాల్యూమ్ ను చదువుము అని సూచించాను. అందుకోసం వారు ఒకటి రెండు సంవత్సరాలు వెచ్చిస్తారని భావించాను. కాని కొన్ని నెలల తరువాతనే వారు నా వద్దకు వచ్చి నేను వాటిని పూర్తిగా చదివాను అని తెలిపారు. ఆ సమయంలో వారి నోటి వెంట ఆ పదాలు విని నేను చాలా ఆశ్చర్యపోయాను. అదే విధముగా నవయువకులకు అమితముగా ఇష్టముండే కార్యక్రమాలను తయారు చేసేవారు. ఉదా॥ ఫుట్‌బాల్‌ను గూర్చి డాక్యూమెంటరీని తయారు చేసేవారు. అందులో క్రమశిక్షణను కూడ దృష్టి యందుంచుకునే వారు.

మరల ఇలా తెలిపారు. ఎం.టి.ఏలో ప్రసారం చేసే కార్యక్రమాలు ఒకదానికంటే మరొకటి గొప్పగా ఉంటుంది. మరల ఇలాతెలిపారు. నాకు గుర్తున్న విషయమేమనగా, బ్రుటాలిటీ అండ్ ఇన్‌జస్టీస్, ట్రూ ట్రైల్స్ ఇన్ ఏ టైమ్ ప్రసారం అయినా తరువాత ఈ డాక్యూమెంటరీ చాలా విశ్వాస భరితముగా ఉందని నేను సందేశం పంపాను. అందుకు వారు మీ దుఆలలో మమ్ములను కూడ గుర్తుంచుకోండి, ఇది అల్లాహ్ అనుగ్రహం అని వారు ఎంతో అద్భుతమైన సమాధానంను ఇచ్చారు. ట్విట్టర్‌లో ఎవరో ఒకరు డాక్యూమెంటరీ పేరుపై అభ్యంతరం తెలిపారు. వారికి తాలిఅ సమధానం ఇచ్చారు. అప్పుడు నేను వారిని అడుగగా, వారు ఇలా సమాధానం ఇచ్చారు. ఈ పేరును స్వయముగా ఖలీఫాయే అనుమతించారు. అందుకే నేను వారి ఆరోపణలను ఖండించాను. ఒకవేళ ఆబిద్ గాని లేకా నా వైపు నుండి ఈ పేరు నిర్ధారించబడినచో అప్పుడు నేను ఎవరిని ఏమి అనేవాడిని కాదు. కాని ఖలీఫా నుండి అనుమతి వచ్చింది. కావున నేను తప్పకుండా అందుకు వివరణను ఇస్తూ, దానిని ఖండించవలసిన బాధ్యత నాకు ఉంది అన్నారు. మరల వారు ఇలా తెలిపారు. గత సంవత్సరం వర్చువల్ అత్ఫాలుల్ అహ్మదియ్యా ర్యాలిలో నేను మోతమిమ్ అత్ఫాల్ ద్వారా తాలిఅకు ఖలీఫాతో ఉన్న అనుబంధాన్ని గూర్చిన కొన్ని విషయాలను తెలుపమని కోరించగా ముందుగా వారు ఇందుకు అంగీకరించలేదు. కాని సదర్ మజ్లిస్‌గా వారిని కోరగా అందుకు వారు అంగీకరించారు. ఆ విషయాలు ప్రజలకు చాలా నచ్చాయి. ప్రత్యేకించి అత్ఫాలులకు కూడ నచ్చాయి. ఆ తరువాత వారు సదర్ ఖుద్దాముల్ అహ్మదియ్యాకు ఈ విధముగా సందేశం పంపారు. నన్ను నేను సంస్కరించుకోవాలని చూశాను. ఇతరులకు చేప్పేంత, వినిపించేంత స్థాయికి నేను ఎదగలేదని నాకు నేను భావించాను. అందుకే ముందుగా నన్ను నేను సంస్కరించుకోవాలని ఆలోచించాను. వృద్ధాప్యం వచ్చిన తరువాతే నేను ఈ విషయాలను తెలుపాలని భావించాను. అంత వరకు మౌనంగానే ఉండాలని చూశాను. కాని మీరు నాతో ఆ విషయాలను ఇప్పుడే చెప్పించారు. కాని అల్లాహ్ తాలాకు తెలుసు. ఇది ఆ సమయమే అని. అందుకే వారితో ఆ విషయాలను చెప్పించాడు.

తాలిఅ శ్రీమతి ఆప్తురాలు సతూత్ గారు ఈ విధముగా తెలిపారు: ఎంతో ప్రేమగా చూసుకునేవారు. పిల్లలను మరియు నన్ను ఎంతో ఆప్యాయతతో చూసుకునేవారు. చాలా ఆప్యాతను చూపేవారు. చిన్న చిన్న పనులను కూడ మెచ్చుకునేవారు. భోజనం ఏ విధముగా ఉన్నాకూడ ఇష్టంతో తినేవారు. మరల వారు ఇలా తెలిపారు. నా తండ్రి అమరులైన తరువాత నేను చాల బాధతో ఉండే దానిని. ఆ బాధలోనే త్వరగా పెళ్ళి సంబంధం కుదిరింది. తండ్రి లేనందున నాకు చాలా బాధగా ఉండేది. కాని వివాహం తరువాత తాలిఅ అన్నితానై చూసుకున్నాడు. నాకు ఎలాంటి లోటు రాకుండా చూసుకున్నాడు. మరల వారు ఇలా తెలిపారు. నాకు పెళ్ళి కుదిరినప్పుడు తాలిఅను గూర్చి చాలా ఆలోచించేదానిని. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఎంతటి అభిమానం ఉన్నదో అని ఆశ్చర్యపోయేదానిని. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్తావన వచ్చినప్పుడు తాలిఅ చూడదానికి యువకుడే అయినా పిల్లల వలే ఏడ్చేవారు. కుమారుడైన తలాల్‌కు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గాధలను వినిపిస్తున్నప్పుడు కూడ ఎక్కిల్లు పడుతూ ఏడ్చేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంను గూర్చి అనేక విషయాలు వారికి తెలుసు. గాధలను బట్టి పట్టేవారు. ఈ విషయంను కూడ అనేక మంది అనేక రకాలుగా వ్రాసారు. వారికి ఇస్లామీయ చరిత్ర పట్ల మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర పట్ల చాల అవగాహన ఉన్నది అని వ్రాసారు. మరల వారు ఇలా తెలిపారు. తలాల్‌ను క్రైస్తవ పాఠశాలలో చేర్పించినందున వారు నాతో ఇలా అనేవారు. నేను స్కూల్‌కు తీసుకవెళ్ళుచున్నప్పుడు దారిలో ఎక్లాస్ అధ్యాయమును పఠిస్తు, తలాల్‌ను పఠించమని చెప్పేవారని నాతో అన్నారు.

ఖిలాఫత్ పట్ల చాలా అభిమానం, గర్వం కూడ ఉండేది. కొన్ని చిన్న చిన్న సంఘటనలే అయినా కూడ వాటి ద్వారా కూడ వారి స్వచ్ఛత కనిపించేది. మరల ఇలా తెలిపారు. చాలా సంతోషముగా ఉండేవారు. నా వల్లగాని, కుమారుడి వల్ల గాని వారికి సంతోషం కల్గినచో ఆ సంతోష సమయంలో చాలా మంచి పని చేశావని పొగుడ్తూ, మంచి పిల్లవాడిగా ఉన్నావని మెచ్చుకుంటూ మాకు ఏదైన ఇప్పించేవారు. లేదా కుమారుడి చాక్లెట్ లేదా ఐస్‌క్రీంను ఇప్పించేవారు. ఖలీఫా గారి ముందు ఈ రోజు నీవు చాలా మంచిగా కూర్చున్నావు అని లేదా మనం ఖలీఫా గారిని కలిసి వచ్చాము అని చాలా సంతోషించే వారు. మరల వారు ఇలా తెలిపారు. అప్పుడప్పుడు ఖలీఫా గారు ఫలాన విషయంలో ఫలాన అంశాన్ని ఇష్టపడలేదని ఆలోచించేవారు. ఇలాంటి ఆలోచన నాకు రాలేదు. ఎందుకనగా నాకు అలాంటి ఏ విషయం గుర్తుకులేదు. అలాంటి ఏ విషయం జరుగలేదు. కాని మరల వారు ఇలా తెలిపారు. ఫలాన విషయాన్ని ఖలీఫా ఇష్టపడలేదు అనే ఆలోచన వచ్చినచో తహాజ్జుద్‌లో ఏడుస్తూ అల్లాహ్‌తాలాతో క్షమాపణలు కోరేవారు. చిన్న పిల్లల వలే ఎక్కిఎక్కి పడి ఏడ్చేవారు. డాక్యూమెంటరీ సిద్ధం చేసిన తరువాత ఖలీఫా నుండి అనుమతి వచ్చినచో బాగుండును అనే చింతనే వారికి ఎక్కువగా ఉండేది. వారు ప్రారంభించిన దిస్ వీక్ కార్యక్రమము పట్ల కూడ వారు చాలా సంతోషాన్ని వ్యక్తపర్చేవారు. ఆ కార్యక్రమము ద్వారా వారికి పదే పదే నా కార్యాలయమునకు వచ్చి ఎక్కువ సమయం రికార్డింగ్ చేసే అవకాశం లభిస్తుందని చాలా ఆనందపడే వారు. మరల వారు ఇలా తెలిపారు: వారిలో ఉన్న మరోక ప్రత్యేకత ఏమిటనగా, వారు ప్రాపంచికత కంటే ధర్మానికే అధిక ప్రాధాన్యతనిచ్చేవారు.

ఏ మాత్రం ప్రపంచం పట్ల ఆసక్తి కనబర్చేవారు కాదు. ఎన్నడుకూడ వారు ఎలాంటి వస్తువు కోసం ఆశపడలేదు. వారి మనస్సులో ఏనాడు కూడ ప్రాపంచిక సౌకర్యపు సామాగ్రిని గూర్చిన ఆలోచనలే కల్గలేదు. ఏ ప్రాపంచిక పరికరంపై

గాని వస్తువుపై గాని ఎలాంటి ఆసక్తిని కనబర్చేవారు కాదు. ఎవరైన వారికి ఖరీదైన బహుమానంను ఇచ్చినచో ఇలాంటి వస్తువు నా వద్దకు వచ్చింది అని భయపడేవారు. చాలా ఎక్కువగా అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెల్పేవారు. వారికి ఏది ఇచ్చిన కూడ సంతోషించేవారు. వారి వద్ద ఉన్నవాటితోనే వారు సంతృప్తిగా ఉండేవారు. నాతో ఒకసారి ఇలా అన్నారు. బాల్యంలో నేను ఒకసారి హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ గారి ఒక ఘటనను చదివాను. ఆర్థిక పరంగా అల్లాహ్ తాలా వారితో ఏ విధముగా వ్యవహరించేవాడో చదివాను. నేను ఘటనను చదివిన వెంటనే అల్లాహ్ తాలాతో ఓ అల్లాహ్ ! నీవు నాతో కూడ ఈ విధముగానే వ్యవహరించుము అని దుఆ చేశాను. తన దుఆను అల్లాహ్ తాలా స్వీకరించాడనే నమ్మకం కూడ వారికి కల్గింది. ఆపై అల్లాహ్ తాలా హజ్రత్ హకీం మౌల్వీ నూరొద్దీన్ గారితో వ్యవహరించినట్లుగానే ఆనాటి నుండి తనతో కూడ వ్యవహరించుననే విశ్వాసం ఉండేది. నిజానికి అలాగే జరిగేది. మరల వారు ఇలా తెలిపారు. నేను కూడ స్వయముగా చూశాను. ఏదైన అవసరం వచ్చినచో వెంటనే ఒక్కసారిగా వారి వద్దకు డబ్బులు వచ్చేవి. తాజా పరిణామం ఏమిటనగా 10 సంవత్సరాల తరువాత ఒక లోన్ కంపెని వారు వారికి ఫోన్ చేసి మా వద్ద మీకు చెందిన 1000 ఫౌండ్లు ఉన్నాయి అని తెలిపారు. ఆ విషయం తెలియగానే వారు చాలా సంతోషించారు. తన వాహనానికి ఇన్సూరెన్స్‌ను చెల్లించుకోవచ్చునని, మేంటనైన్స్ కోసం ఖర్చు చేసుకోవచ్చునని ఆనందించారు. అంతేగాని జమాఅత్ నుండి తీసుకోవాలని ఆలోచించేవారు కాదు.

మరల వారు ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా వారితో ప్రేమగా వ్యవహరించడాన్ని నేను కూడ చూశాను. వారు నాతో ఒకసారి ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా వ్యవహరించిన ఒక సన్నివేశాన్ని గూర్చి కూడ వారు తెలిపారు. సుమారు ఇది 10 సంవత్సరాల క్రితం జరిగిన సన్నివేశం. నేను యూనివర్సిటి విద్యార్థిగా ఉన్నప్పుడు నాకు చాలా ఆకలి వేసింది. నా వద్ద డబ్బులు లేకుండెను. ఉన్న డబ్బులు పూర్తిగా అయిపోయాయి. నేను నమాజ్ చేసి సలాంలు చెప్పిన తరువాత చూసినచో నా పరుపు క్రింద 10 ఫౌండ్లు కనిపించాయి. అల్లాహ్ తాలా నాకు డబ్బులు పంపినందుకు నాకు చాలా ఆశ్చర్యమేసింది.

వారిలో నమ్మకం కూడ ఉన్నది. ప్రజలు ఆర్థిక పరంగా మెరుగు పడడానికి చాలా రకాలుగా ప్రయత్నిస్తుంటారు. కాని వారికి మాత్రం తన అవసరాలను అల్లాహ్‌యే తీర్చుననే నమ్మకం ఉండేది. వారు మరల నాతో ఇలా అన్నారు. అందుకే నేను అనవసరంగా ఈ ప్రపంచం వైపు పరుగెత్త వలసిన అవసరం లేదు. నేను నా జీవిత అంకిత స్ఫూర్తిని నెరవేర్చినచో చాలును అని భావించేవాడిని. మరల వారి శ్రీమతి ఇలా తెలిపారు. ఇంతకు ముందు మేము అద్దెకు ఉన్నచోట మా అంగ్రిమెంట్ పూర్తి అయిపోయింది. కరెంట్ బిల్లును గూర్చి మీ అకౌంట్‌లో 200 నుండి 300ల ఫౌండ్ల వరకు అధికముగా ఉన్నాయని కౌన్సిల్ ఒక లేఖ వ్రాసారు. అందుకు వెంటనే వారు నేను ఆ డబ్బును జమాఅత్‌కు చెల్లిస్తాను అని వారికి చెప్పారు. వాస్తవానికి జమాఅత్ ఎన్నడు కూడ మీరు ఇంత కట్టుదిట్టముగా వ్యవహరించాలని సూచించలేదు. డబ్బులు తిరిగి ఇవ్వమని కోరలేదు. కాని వారు భరించలేక పోయారు. వారు ఇలా తెలిపారు. నేను ఈ డబ్బులను జమాఅత్‌కు చెల్లిస్తాను. అంతేగాని నేను జమాఅత్‌కు భారం కాకూడదని ఆలోచించేవారు. మరల వారు ఇలా అనేవారు. నాకు సాధ్యమైనచో నేను ఈ పనులన్ని జమాఅత్‌కు స్వచ్ఛందముగా చేసేవాడిని. అంతేగాని జమాఅత్‌కు భారం కావడాన్ని, జమాఅత్ ఏదేని వస్తువును ఇప్పించమని అడగడం వంటివాటిని నేను ఏ మాత్రం ఇష్టపడను. చివరి క్షణాలలో కూడ వారికి ఈ చింతనే ఉన్నది. ఎంతో ఖరీదైన సామాగ్రిని తీసుకొని ఆఫ్రీకా వెళ్ళు చున్నాను. నేను వీటిని ఏ విధముగా కాపాడగలను?. అంతేగాని తన గూరించి ఏ మాత్రం చింతించేవారు కాదు.

ఆతిథ్య మర్యాదలు చాలా చేసేవారు. తన కుటుంబాన్ని, నా కుటుంబాన్ని చాలా జాగ్రతగా చూసుకునేవారు. ఎల్లప్పుడు సాధారణ దుస్తువులను ధరించేవారు. మరల వారు ఇలా తెలిపారు. బహుశా కొందరు వారిని తప్పుగా అర్థం చేసుకునేవారు కావచ్చును. చాలా గర్వము ఉన్నది, ముఖముపైనే సమాధానం ఇస్తారు అని తప్పుగా భావించేవారు కావచ్చును. కాని వాస్తవానికి వారు ఎంతో నమ్మకముతో, ప్రేమతో అలా సమాధానం ఇచ్చేవారు. గర్వమనేది వారిలో మచ్చుకు కూడ కనిపించేది కాదు. తాలిఅ చాల క్షమించేవారు. ఇతరుల తప్పిదాలను కప్పిపుచ్చేవారు. ఎవరి గూర్చి ఎలాంటి కల్మషాన్ని మనస్సులో ఉంచుకునేవారు కాదు.

వీరి తండ్రి గారిట్లు వ్రాసారు. అల్లాహ్ తఆలా మా కుమారుణ్ణి ప్రత్యేక శుభము, కరుణతో అమరత్వము కొరకు ఎన్నుకొనెను. అల్‌హందులిల్లాహ్. ఇట్లనిరి. ఒక స్వప్నమును ఆధారము చేసుకొని నేను మానసికంగా నా భార్యను, తాలిఅను సన్నద్ధం చేయుట మొదలు పెట్టాను. తాలిఅకు ఈ స్వప్నము వినిపించినప్పుడు మీరు అమరులైనట్లు స్వప్నము చూశారా అని అనెను. మరల ఇలా అన్నారు: నేను చాలా ఆశ్చర్యానకి గురై నీకు ఎలా తెలిసినదని అడిగాను. మీరు అమరులైనట్లు నేను కూడ స్వప్నము చూశానని అతడనెను. ఇలా తెలిపిరి. ఒక కుమారునికి తన తండ్రితో ఎంత వరకు ప్రేమించే హక్కు అల్లాహ్ ఇచ్చెనో తాలిఅ ఈ ప్రేమాభిమాన శిఖర స్థాయికి చేరుకొని వుండెను. తండ్రి అమరత్వము బదులు తనకు అమరత్వ స్థాయి లభించవలెనని అతడు దుఆ చేసి వుంటాడని నేను భావిస్తున్నాను. ఎందుకనగా అల్లాహ్ తఆలా అతనికి అమరత్వమును పొందే స్థాయిని ప్రసాదించి వుండెను. బుల్లెట్ తగిలిన తర్వాత నేను బ్రతికి వున్నా మృతి చెందినా నా లక్ష్యమునకు చేరుకున్నానని అతడు మిష్నరి గారికి చెప్పెను.

బాల్యము నుండే అతని హృదయములో అల్లాహ్ తఆలా ఇట్టి సంకల్పము కల్పించెను. నేను నిన్ను ఒక వంశములో పుట్టించాను. దాని బాధ్యతను అర్థము చేసుకొనుట, దాని కర్తవ్యమును నెరవేర్చుట, ఇప్పుడీ జీవితము నీది కాదు, నాది, నువ్వు నా ఆజ్ఞను పాటిస్తు మాత్రమే జీవితము మొత్తాన్ని గడపవలెనని అల్లాహ్ అన్నాడు. ఇంకా ఇట్లనిరి. తాలిల తమ జీవితము, తమ మరణముతో ఈ బాధ్యతను నెరవేర్చినట్లు నిరూపించెను. ఇంకా ఇట్లనిరి. అతడు ఎటువంటి వ్యక్తి అనగా అతని మనసులో అల్లాహ్ తఆలా తన ప్రేమ, తన ప్రియుల ప్రేమను బాగా నింపెను. అతని హృదయము ఎలా వుండెననగా బాల్యము నుండే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పేరు ప్రస్తావనకు రావడంతో అతని అమాయక పెదవులు కంపించేవి, కన్నుల నుండి కన్నీరు ప్రవహించేది. ఎంతో పవిత్రమైన మనస్సు, అతని మనస్సులో కల్మష సందేహము కూడ లేకుండెను. బాహ్యాంతర అందము కలిగి వుండెను. ధార్మిక పోలిక విషయములో నేను హజ్రత్ యూసుఫ్‌తో అతనిని పోల్చుతానాని అనే వారు. నడవడికలో కూడ దృడసంకల్పంతోనే వ్యవహరించేవారు. అతని ఆత్మ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో 14 వందల సంవత్సరముల క్రితం నాటి మక్కా, మదీనా వీధులలో తిరుగుతుండేది. అతని శరీరము ప్రేమకు సంకేతంగా వుండెను. అతని ప్రతి పని చివరికి శ్వాస తీసుకొనుట కూడ ఖలీఫతుల్ మసీహ్ కొరకే అంకితమై వుండెను.

వారి తల్లి అమతుష్షకూర్ గారిట్లు వ్రాసారు. అల్లాహ్ తఆలా నాకు ఇంత గొప్ప కుమారుణ్ణి ప్రసాదించినందుకు నేను చాలా అదృష్టవంతురాలిని. తాలిఅతో గడిపిన 31 సంవత్సరముల జీవితము ప్రపంచములోని అన్నిటికంటే గొప్ప వరములలో ఒకటి. అనంతరం వారొక మహిళ స్వప్నమును ప్రస్తావించారు. వారిట్లు చూశారు. ఒక బాలుడు తొట్టెలో వున్నాడు. అతని చేతులు తొట్టె నుండి బయటకు వస్తున్నవి. ఆ బాలుడు అస్సలాము అలైకుమ్ అంటున్నట్లుగా వారు విన్నారు. అతని వెంట ఒక నీలం రంగు కార్డు ఉన్నది. దానిపై అరబ్బిలో అల్లాహ్ అని వ్రాసి వుండగా ఆంగ్లములో గాడ్ అని వ్రాసి ఉన్నది. వారిట్లు తెలిపిరి. నా దృష్టిలో నీలం రంగు అనగా బాలుడు. తాలిఅ జన్మించకముందే ఒక మహిళ మీకు బాలుడు జన్మించునని, ఎక్కడెక్కడికి ఈ బాలుడు వెళ్లనో అక్కడక్కడ శాంతి, రక్షణను వ్యాపింపజేయునని వారు తమ స్వప్నమును తాలిఅ తల్లికి చెప్పారు. వారిట్లు తెలిపారు. అల్లాహ్ తఆలా నాకు అందమైన, ప్రియమైన బాలుణ్ణి ప్రసాదించెను. అతడు 15 సంవత్సరముల వయసుకు చేరుకున్నప్పుడు అనగా 2005వ సం॥లో మేమిద్దరం కలిసి ఒకేసారి వసియ్యత్ చేశాము. ధార్మిక విషయములలో చాలా చురకుగా వుండేవాడు. మూడు సంవత్సరముల వయస్సులోనే అతను పవిత్ర ఖుర్‌ఆన్‌లోని కొన్ని అధ్యాయములను కంఠస్తం చేసినట్లుగా తన తల్లికి చెప్పగా ఆమె ఆశ్చర్యానికి గురైంది. ఇంకా ఇట్లు తెలిపారు. మూడు సంవత్సరముల వయస్సులో ప్రచారము గురించి కొన్ని విషయములను వారు తమ కుమారునితో పంచుకునేవారు. అతడు చాలా గంభీరంగా పాలుపంచుకునేవాడు లేదా సంభాషించేవాడు. చదువులో చాలా ముందంజలో వుండెవాడు, మంచి మార్కులు వచ్చేవి. అతడు వైద్యుడు కావాలని నేను కొరుకున్నాను. కాని అల్లాహ్ తఆలా కోరిక మరో విధంగా వుండెను. బయో మెడికల్ శాస్త్రములో డిగ్రి పూర్తి చేసుకున్న తర్వాత అతడు జర్నలిజంలో మాస్టర్స్ పట్టా సాధించే అనుగ్రహము పొందెను. కుమారుడు మృతి చెందిన తర్వాత మీతో అతనికి ఎంత అభిమానముండెనో నాకు తెలిసినది. ఇట్లనిరి. మీరు ఎమ్.టి.ఏ.కొరకు డాక్యుమెంటరీలు తయారు చేయుటకు అతనికి పని అప్పగించినప్పుడు నువ్వు స్వతంత్రంగా పని చేయవచ్చునని మీరు అతనికి స్వేచ్ఛనివ్వగా అతడు చాలా ఉత్సాహము పొందెను. ఇంకా ఇట్లు తెలిపిరి. అతని భార్య సత్వత్ నాకిట్లు తెలిపిరి. 2019వ సం॥లో అతను ఎనిమిది కార్యక్రమాల గురించి ఒక ప్రణాళిక ఇ మేల్ ద్వారా పంపి, నాకు ఏమైనా అయినచో ఈ ఎనిమిది కార్యక్రమాలను పూర్తి చేయాలని, సంబంధిత వ్యక్తులకు వీటిని అందించాలని వ్రాసెను.

అతని సోదరి నుద్రత్ ఇట్లు వ్రాసెను. తాలిఅ వెంట వుండగా జమాఅత్ పనుల గురించి అతని ఉత్సాహమును నేను చూశాను. ధార్మిక సేవలో వున్నందున తరచుగా అతడు ఆలస్యముగా ఇంటికి వచ్చేవాడు. ఇక్కడ చదువుకోవడానికి విశ్వవిద్యాలయమునకు వచ్చినప్పుడు వారి వద్ద వుండేదానిని. ఇట్లనిరి. ఒక్కోసారి

రాత్రి పది అయిన తర్వాత మరొక్కసారి అర్ధరాత్రి దాటిన తర్వాత ఇంటికి చేరుకునే వాడు. వచ్చి భోజనము చేసిన తర్వాత జమాఅత్ పని ముగిసే వరకు మరల పనిలో నిమగ్నమయ్యేవాడు. అతనికి సెలవు రోజు కూడ ఎలాంటి సెలవు వుండేది కాదు. ఎల్లప్పుడు అత్యంత ఉత్సాహము, స్ఫూర్తితో జమాఅత్ పనులలో నిమగ్నమయ్యేవాడు. సమయము దొరికినప్పుడల్లా డ్యాక్యుమెంటరీలు, వీడియోలు చూస్తుండేవాడు. ఇంతగా దృష్టిసారించి, ఇంత లోతుగా చూస్తు పరిస్తున్నట్లు గ్రహించేవారిని ఎవరిని నేను చూడలేదు. ప్రశ్నించగా ఇట్లనేవారు. తన వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం కోసం, ఉత్తమ ఫలితములు సాధించుటకు చాలా డాక్యుమెంటరీలు, వీడియోలు చూడవలసి వస్తుందని చెప్పేవారు. జమాఅత్ కొరకు తగిన విషయములు సేకరించి ఉన్నత ప్రమాణాలతో కూడిన డాక్యుమెంటరీలను తయారు చేయు గొప్ప ప్రతిభ అతనిలో వుండెను.

ధార్మిక విజ్ఞానం పట్ల కూడ వారికి చాలా అవగాహన వుండెను. ఇస్లామీయ బోధనలకు చెందిన అతి సూక్ష్మమైన విషయము గురించి ఏదైనా ప్రశ్న నా మదిలో తలెత్తినచో నాకు అతని ఆలోచనే వచ్చేది. హదీసుల అవగాహన కూడ చాలా వుండెను. ప్రజలకు తెలియని క్రొత్త క్రొత్త హదీసులను ఎక్కడెక్కడి నుండో సేకరించి వినిపించే వాడు. వెంటనే పుస్తకము పేరు కూడ చెప్పేవాడు. వివిధ అంశముల గురించి పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను కూడ తెలుపే వాడు. అన్ని రకాల అంశము గురించి సంభాషించేవాడు. సంభాషించేటప్పుడు ఎంతో గట్టి నమ్మకముతో మాట్లాడేవాడు, తద్వారా ఇతరులకు అంగీకారం తప్ప మరో మార్గము మిగిలేది కాదు. అరబి భాష గురించి మంచి పఠనము చేసెను. దానిలో ప్రావీణ్యత పొందుటకు కూడ కృషి చేశారు. అతనికి గ్రామర్ గురించి కూడ అవగాహన వుండెను. ఎందుకనగా అతడు దైవ గ్రంథమును దాని భాషలోనే అర్థము చేసుకొనుటను ఆశించెను. అరబి గురించి ఇంత లోతుగా ఎలా చదివినాడని నేను అతనిని అడిగితిని. అప్పుడతడు వివిధ అంశముల గురించి ఒక సంక్షిప్త పట్టిక నాకు పంపి నాకు మార్గదర్శనము చేసెను. ఆ పట్టికలో 26 పాఠములతో పాటు ఇంకా అనేక విభిన్న విషయములు, మార్గములు వుండెను. ఈ మేధా శక్తులన్నిటిని తాలిఅ కేవలం దైవ సామీప్యమును పొందుటకు, జమాఅత్ సేవకు ఉపయోగించెను. ఇంకా ఇట్లనిరి. రెండు స్వప్నములను ప్రత్యేకంగా నాకు నేరుగా తెలిపెను. ఇందులో అతని అమరత్వము గురించి సంజ్ఞ గలదని అనిపిస్తుంది. మొదటి స్వప్నము తాలిఅ తన కుమారుడు తలాల్ గురించి మాట్లాడుతు నాకు చెప్పెను. తలాల్‌కు తన తల్లిదండ్రులలో ఎవరో ఒకరు మరణించునని చాలా భయముండెను. ఎందుకనగా అతనికి తన చిన్నాన ఖాదిర్ అమరత్వము గురించి అతనికి తెలిసెను. ఈ విషయము చెప్తున్నప్పుడు తాలిఅ చాలా గంభీరముగా మారెను. తన గొంతును సవరించుకున్నారు. ఈ స్వప్నము గురించి నాకు పూర్తిగా వివరంగా గుర్తు లేదు. కాని తాలిఅ చెప్పినదేమనగా మొత్తమ్మీద నాకు గుర్తున్న ప్రకారము నా మామయ్యగారి వలె సంఘటన జరుగునని నేను దావా చేయలేను కాని దానిని పోల్చిన సంఘటన జరుగునని మాత్రం నేను చెప్పగలను. తాలిఅ ఖుద్దాముల్ అహ్మదియ్యాహ్ దుస్తులు ధరించెను. స్వప్నములో చూసెను. పతాకము ఎగురవేస్తు స్వర్గములో ప్రవేశించెను. ప్రతి ఒక్కరు తనను తన మామయ్య గారి పేరున పిలుస్తు మిర్జా గులాం ఖాదిర్ వచ్చెనని అంటున్నారు.

తాలిఅ రెండవ స్వప్నము ఒక సందేశము రూపంలో నా దగ్గర సురక్షితంగా వుంది. నేను గర్భవతిగా వున్నప్పుడు అనారోగ్యానికి గురైతిని. చాలా గంభీర స్థితిలో వుంటిని. అనేకసార్లు నన్ను ఆసుపత్రిలో చేర్చబడెను. అప్పుడు నాకు పదే పదే ఫోన్ చేస్తూ నా క్షేమము తెలుసుకొని నాకు ధైర్యము చెప్పేవాడు. అప్పుడతడు తన సోదరీమణులు తన మరణము తర్వాత బ్రతికివుందురని తన ఒక స్వప్నమును ప్రస్తావించెను. ఇట్లు తెలిపెను. కొన్ని సంవత్సరముల క్రితం ఒక స్వప్నము చూసెను. నేను స్వర్గములో ప్రవేశిస్తున్నాను. అక్కడ నా బంధువుల ద్వారా నాకు స్వాగత విందు ఏర్పాటు చేయబడెను. నేను మృతి చెందినప్పుడు నాకంటే ముందు నాకంటే చిన్నగున్న నా సోదరీమణులు మృతి చెందినారా అని నేను చాలా ఆశ్చర్యము, అందోళనలో వున్నాను. కావున నేను అటు ఇటు చూశాను. కాని అక్కడ నాకు వారెవరు కనిపించలేదు. అతడు నా సోదరితో ఇట్లనెను. ఈ స్వప్నము నిజమైనచో నీకు ఏమి కాదు, నీకు స్వస్థత కలుగును. ఆసుపత్రికి వెళ్ళగానే చాలా గంభీరమైన పరిస్థితి అని వైద్యులు తేల్చి చెప్పిరి. అయినను అల్లాహ్ తఆలా కృపానుసారము అంతా మంచిగానే జరిగెను. నాకు తాలిఅ మేధస్సుపై కూడ ఆశ్చర్యము కలుగుతుంది. ఖిలాఫత్ పట్ల అభిమానము గురించి కూడ.

వారి చిన్న సోదరి కూడ ఇట్లు తెలిపెను. ఉత్తమ ఆదర్శమూర్తిగా ఉన్నారు. వారితో చాలా విషయములను నేర్చుకునే అవకాశము నాకు లభించినది. నేను 13, 14 సం॥ల వయసులో వున్నప్పుడు ఒకరోజు వారి గృహములో నాకు ఇష్టమైన అధ్యాయము చదివి వినిపించాలని తాలిఅ కోరెను. కావున అప్పుడతడు నాకు యూసుఫ్ అధ్యాయము చదివి వినిపించెను. దానిని అతడు చాలా ఎంతో గొప్పగా, మధుర స్వరముతో చదివి వినిపించెను. ఖలీఫతుల్ మసీహ్రాబె దర్సుల్ ఖుర్ఆన్ వింటూవుంటానని కూడ చెప్పెను. కార్యాలయానికి వస్తూ పోతూ ఈ దర్సుల్ ఖుర్ఆన్ వినేవాడు. ఇంకా ఇట్లు తెలిపిరి. ఒకసారి నేను అతనికి ఒక హాస్యము వినిపించితిని. అందులో క్రైస్తవము గురించి ప్రస్తావన వుండెను. క్రైస్తవ మతము వలన కొంత అవహేళన చేయబడెను. అప్పుడతడు ఇట్లు సూచించెను. మనము ఏ మతము గురించి అవహేళనగా మాట్లాడకూడదు. లేనిచో ప్రజలు కూడ మనకు వ్యతిరేకంగా మాట్లాడెదరు.

ఆబిద్ వహీద్ కార్యదర్శి వారికి బంధువులు అనగా మామయ్య అవుతారు. ఇట్లనిరి. తాలిఅతో నాకు ప్రత్యేక బంధుత్వముండెను. ఒక బంధుత్వమే కాక అనేక బంధుత్వములు వుండెను. అతనికి నేను మామయ్యను అవుతాను కాని మా మధ్య వయసు తేడా ఎక్కువగా లేకుండెను. అతడు నా కొరకు చిన్న సోదరుడు, మిత్రుని వలె వుండెను. కేవలం ఏడు సంవత్సరముల తేడా వుండెను. తాలిఅకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వంశముతో అంతులేని ప్రేమ వున్నట్లు నేను అతనిలో ఎల్లప్పుడు చూశాను, గమనించాను. కాని వంశములోని ఎవరైనా తప్పుడు పని చేసినచో అతనికి చాలా బాధ, దుఃఖము కలిగేది. ఎందుకనగా అది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, వర్తమాన ఖలీఫాను అపనిందకు గురిచేసినట్లగును. ప్రేమ వుండెను కాని గుడ్డి ప్రేమ లేకుండెను. అందుకే వారి వలన బాధ, దుఃఖము కూడ కలిగేది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, వర్తమాన ఖలీఫాను అపనిందకు గురిచేసే విధంగా ఎవరైనా ప్రవర్తించినచో వారి వలన బాధ కలిగేది, భరించేవాడు కాదు. ఇట్లనిరి. తరచుగా నాతో ఇటువంటి విషయముల గురించి సంభాషించేవాడు. అతని మాటలలో సదా బాధ స్పష్టముగా కనిపించేది. అతనికి తాను మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వంశ సభ్యుడైనందుకు గర్వపడేవాడు. కాని ఈ సత్కారము గురించి అతడు ప్రతి ఒక్కరి ముందు ప్రకటించేవాడు కాదు. లేదా దానితో ఏదేని అసమంజసమైన లబ్ది పొందుటకు ప్రయత్నించేవాడు కాదు. ఈ కోణంలో చాలా మందికి అతను పరిచయస్తుడు కాదు. ఎమ్.టి.ఏ.న్యూస్‌లో కొన్ని నెలలు పని చేసిన తర్వాత తాలిఅ నా వద్దకు వచ్చి, ఇట్లనెను. ఎమ్.టి.ఏ.లో ఎమ్.టి.ఏ.న్యూస్ చాలా బలహీనమైన విభాగముగా భావించబడును. ప్రజలు బహిరంగంగా లేదా తమ ప్రవర్తనతో ఎమ్.టి.ఏ.లో ఎమ్.టి.ఏ.న్యూస్ అతి బలహీనమైన విభాగమని వెల్లడిస్తారు. కాని తాలిఅ ఈ బలహీనతను తన లక్ష్యముగా చేసుకొనెను. అనంతరం పూర్తి నమ్మకముతో ఇట్లనేవాడు. పని పూర్తి అయిన తర్వాత ప్రజలు ఎమ్.టి.ఏ.న్యూస్‌ను చాలా ఆసక్తితో చూసెదరు. ఎమ్.టి.ఏ.లో ఉత్తమ ప్రసారము ఎమ్.టి.ఏ.న్యూస్ అని అందురు. ఇది నా చాలెంజ్. దీనిని నేను స్వీకరించాను. అనంతరం తాలిఅ కొన్ని డాక్యుమెంటరీలు సిద్ధము చేసి కార్యక్రమాలను మొదలు పెట్టెను. డాక్యుమెంటరీలు తయారు చేస్తున్నప్పుడు ఎక్కువశాతం 18 లేదా 19 గంటలు పని చేస్తున్నట్లు నేను చూశాను.

ప్రస్తుత ఆఫ్రీకా పర్యటన గురించి ప్రాథమికంగా నేను అతనికి చెప్పివుంటిని. న్యూస్ విభాగము ఆఫ్రీకా వెళ్లి నుస్రత్ జహాం పథకము గురించి ఒక డాక్యుమెంటరీ తయారు చేయాలని చెప్పివుంటిని. కార్యక్రమము మేరకు ముందుగా ఘనా తర్వాత సీరాలియోన్, మరల గేంబియాకు వెళవలసి వుండెను. కావున ఇతడు నుస్రత్ జహాం పథకము గురించి డాక్యుమెంటరీ తయారు చేయాలని సిద్ధమై వెళ్ళెను. ఆఫ్రీకా వెళ్ళడానికి ముందే తాలిఅ ప్రతిది సిద్ధము చేసుకొని వెళ్లెను. పర్యటన గురించి పూర్తి వివరములు సిద్ధము చేసుకొనెను. సమయమే వృథా కాకూడదని ప్రతి రోజు కార్యక్రమాలను వ్రాసుకొని పూర్తి ప్రణాళిక సిద్ధము చేసుకొనెను. వాస్తవానికి అతడు చాలా గంభీరముగా సన్నాహాలు చేసుకొనెను. ఇట్లనిరి. తరచుగా తాలిఅ అభిప్రాయములో నా అభిప్రాయములో భేదము ఏర్పడేది. అతనితో నేనెప్పుడు వాదన మొదలు పెట్టినా కొన్ని నిమిషముల తర్వాత నేను ఓటమిని అంగీకరించేవాడిని. నేను అతని మాటను నమ్మనంత వరకు అతడు వాదన వినిపించునని, నిదర్శనములు ఇచ్చునని నాకు తెలుసు. కాని వర్తమాన ఖలీఫా అభిప్రాయము ఇట్లు గలదని అతనికి చెప్పినచో ఇట్లనేవాడు. నా అభిప్రాయము కంటే వర్తమాన ఖలీఫా అభిప్రాయము కొంచెం విభిన్నముగా వున్నను నా అభిప్రాయమే పూర్తిగా తప్పు అని హృదయ పూర్వకంగా అంగీకరించెదను అని అనేవారు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారి గురించి ఇతను డాక్యుమెంటరీ సిద్ధము చేస్తుండెను. వారి కజిన్ అనగా హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారి మునిమనవరాలు వారితో అబ్బాజాన్ డాక్యుమెంటరీ కూడ చాలా మంచిగా తయారు చేయవలెను, ప్రతి రోజు తయారు కాదు కదా! అని అన్నారు. అప్పుడతడు ఇట్లు సమాధానమిచ్చెను. అంత మంచిగా సిద్ధమవుతుందని నేను ఖచ్చితముగా చెప్పలేను. ఎందుకనగా అది ప్రత్యక్ష్యంగా ఖలీఫా గురించి కాదు కదా!. ప్రజలు దానిని మెచ్చుకొనునట్లు అల్లాహ్ చేయుగాక! అని నచ్చజెప్పారు. అతనికి ఖిలాఫత్ పట్ల వున్న బంధమిది.

మిర్జా తల్హా అహ్మద్ కూడ ఇట్లు వ్రాసెను. చౌధ్రి జఫ్రుల్లాహ్ ఖాన్ గారు

రజియల్లాహు అన్హు గురించి కూడ ఒక డాక్యుమెంటరీ సిద్ధము చేయాలని అతడు సంకల్పించెను. దాని కొరకు అతడు నాకు కూడ కొంత పని అప్పగించెను. అల్లాహ్ తఆలా కృపానుసారము చాలా మంచి డాక్యుమెంటరీ తయారు చేశాడు. అతనికి స్క్రిప్ట్ రైటింగ్, స్టోరీ టెల్లింగ్‌లో మంచి అనుభవమున్నది.

ఆదమ్ వాకర్ గారిట్లు వ్రాసారు. అవును ఆదమ్ వాకర్ గారే కావచ్చును. నాకు బల్యాము నుండే తాలిఅతో పరిచయం గలదు. మేము కలిసి ఖుద్దాముల్ అహ్మదియ్యాహ్‌లో, అనంతరం కేంద్ర ప్రెస్, ఎమ్.టి.ఏ.లో పని చేశాము. ఎమ్.టి.ఏ.పనులలో నేను ప్రత్యేకంగా చూశాను. అతడు చాలా నిగూఢ దృష్టితో పనిని పరిశీలించేవాడు. చాలా లోతుకు వెళ్లి విషయములను గ్రహించేవాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశము లేదా వర్తమాన ఖలీఫా ఆదేశములు, ఉపదేశములను ప్రజలకు అందించాలని ఏదేని ఆలోచన వచ్చినప్పుడు అతడు నిర్మొహమాటంగా నాతో మాట్లాడేవాడు. తన అభిప్రాయాలను పంచుకునేవాడు. వివిధ ఆన్‌లైన్ మార్గములతో ఈ సందేశమును ప్రజలకు ఎలా అందజేయగలమో ఆలోచించేవాడు. మీ ఆదేశములను లోతుగా గ్రహించేవాడని, అనంతరం వాటిని పాటించుటకు ప్రయత్నించేవాడని తెలుస్తుంది. ఎల్లప్పుడు సత్యము పలుకుటకు ప్రాధాన్యతనిచ్చేవాడు. ఏదేని సలహా ఇవ్వదలచినచో లేదా తన అభిప్రాయము తెలుపదలచినచో నిజాయితీతో వివరించేవాడు. మాటలలో కల్మషం వుండేదికాదు. ఇతర సేవకులతో కలిసి పని చేస్తున్నప్పుడు ఎల్లప్పుడు నిజమైన స్పందన తెలిపేవాడు.

నసీమ్ బాజ్వహ్ గారిట్లు వ్రాసారు. 2001వ సం॥ నుండి 2009వ సం॥ వరకు బ్రెడ్ ఫోర్డ్‌లో నేను ముబల్లిఘ్‌గా పని చేశాను. అప్పుడు నేను హార్ట్‌లె పోల్ జమాఅత్‌ను సందర్శించేవాడిని. కార్యక్రమాలలో ఒక తిఫిల్‌గా ఎంతో ఉత్సాహముతో పాల్గొంటున్నట్లు నేను అతనిని చూశాను. పనికి కట్టుబడి వుండేవాడు, గంభీరుడు, వివేకి, ధార్మిక విషయములను తెలుసుకొనుటకు చాలా ఔత్సాహికుడు, నమాజులను ప్రశాంతంగా సలుపేవాడు, విధేయుడు, అతిథి మర్యాదలు చేసేవాడు, పెద్దలను చాలా గౌరవించేవాడు, వర్తమాన ఖలీఫా పట్ల ప్రేమాభిమాని, వారి ఉపదేశములను ఆసక్తితో వినేవాడు, బాధ్యతలను ఉత్తమ రీతిలో చెల్లించేవాడు, గ్రహించేవాడు, పవిత్ర ఖుర్‌ఆన్‌ను చాలా మధురంగా పఠించేవాడు. యువకుడైన తర్వాత ఇంకా గొప్పగా ఈ విశిష్టతలు వెలువడెను.

వారి కజిన్ ఒకరు ముబారక నూమాన్ గారిట్లు తెలిపారు. తాలిఅలో వున్న ఒక ప్రత్యేకతను నేను ఎల్లప్పుడు గమనించేవాడిని. అతను ఒక జీవిత సమర్పితునిగా వున్నదానిలోనే సంతృప్తి పడుతు సాదా జీవితము గడిపేవాడు. చాలా సార్లు తనపై వున్న దేవుని శుభములను ప్రస్తావించేవాడు. అతనిలో ప్రాపంచిక కోరిక ఏమాత్రం లేకుండెను. అతని ముందట ప్రాంపచికము గురించి మాట్లాడినప్పుడు తన ప్రత్యేక పద్ధతిలో నవ్వుతూ తాను జీవితము సమర్పించినందుకు ఈ ప్రాపంచిక విషయముల నుండి దూరమున్నానని, అతని ప్రతి అవసరమును దేవుడు స్వయంగా పూర్తి చేసెనని కృతజ్ఞతలు తెలుపుకునేవాడు. ఒక నిజమైన జీవిత సమర్పితునిగా వుండెను.

మురబ్బి అయిన అతని మరొక స్నేహితుడు నౌషీర్వాన్ రషీద్ ఇట్లు వ్రాసిరి. నాకు గత మూడు సంవత్సరముల నుండి ఎమ్.టి.ఏ.న్యూస్‌లో తాలిఅ సోదరునితో పని చేయు అవకాశము లభించినది. మూడు సంవత్సరముల కాలములో తాలిఅ నాకు సహోద్యోగిగానే కాక నాకు ఉపాధ్యాయునిగా కూడ వుండెను. అంతకుమించి మిత్రుడు, సోదరునిగా వుండెను. ఇట్లనిరి. నేను మూడు సంవత్సరముల నుండి క్రమం తప్పకుండా గురువారము ఉపవాసము ఉంటున్నట్లు చూశాను. ఐదు పూటల నమాజుల పట్ల చాలా శ్రద్ధ వహించేవారు. సమయము కంటే ముందే మస్జిద్‌నకు వచ్చేవారు. చందా కూడ ముందస్తుగానే చెల్లించేవారు.

ఏదిఏమైనప్పటికి చాలా సంఘటనలు వున్నాయి. చాలా మంది వ్రాశారు. సమయానుసారము నేను కొన్నిటిని ప్రస్తావించాను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రక్త సంబంధీకునిగా ఆధ్యాత్మిక సంతానముగా తన హక్కు చెల్లించెను. అతను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వంశస్తునిగా వుండెను. కావున అతణ్ణి ముహర్రమ్ నెలలో త్యాగమునకు ఎన్నుకొనెను. నేను చెప్పినట్లు ఒక వజ్రము, జీవిత సమర్పితునిగా వుండెను. అల్లాహ్ తఆలా అతని స్థాయి అంతస్థులను పెంచుతు పోవుగాక! అతనికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పాదాలలో స్థానము ప్రసాదించెనని ఆశిస్తున్నాను. అంతేకాదు అతని మరణము తర్వాత ఎవరో ఒకరు స్వప్నము కూడ చూసెను. అదేమనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక చోట నిలబడి వున్నారు. తాలిఅ పరుగెత్తుకుంటూ వారితో హత్తుకుంటారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ అతనిని హత్తుకుంటూ రా నా కుమారుడా! స్వాగతం సుస్వాగతం అని అన్నారు.

ధర్మము కొరకు త్యాగము చేసి ఇటువంటి స్థానము పొందువారు ఎంతో అదృష్టవంతులు. అల్లాహ్ తఆలా అతని భార్య, పిల్లలకు రక్షకుడిగా వుండుగాక! వారికి ధైర్యము, సహనము కల్పించుగాక! అతని తల్లిదండ్రులకు, సోదరులకు, సోదరీమణులకు ధైర్యము, సహనము కల్పించుగాక! అతని పుణ్యములను కొనసాగించుటకు అతని సోదరులు, సోదరీమణులను అనుగ్రహించుగాక!.

నమాజ్ తర్వాత నేడు అతని అంత్యక్రియ ప్రార్థన కూడ చదివించబడును. జనాజ చేరుకున్నది.

--- ద్వితీయ ఖుత్బా ---

(10 వ పేజి తరువాత చదువుము) 3, ఇస్తహాజ వ్యాధికి గురి అయినా మహిళలు. వీరందరి కోసం 3 నెలల వ్యవధి నిర్ణయించబడింది. కాని గర్భిణిగా ఉన్న మహిళలకు వారు ప్రసవించు వరకు వ్యవధిగానే నిర్ధారించడమైనది. ప్రసవం తరువాతయే వారి వ్యవధి ముగిసిపోతుంది. ఈ అంశంపై ప్రజలు చాలా పెద్ద ఎత్తున చర్చలు జరిపారు. ఒకవేళ మూడు నెలల వ్యవధి కంటే తక్కువ సమయంలోనే ప్రసవించినచో అట్టి మహిళ వ్యవధి ముగిసిపోతుందా? అని వాదించారు. మరికొందరు తక్కువలో తక్కువగా 3 నెలలు అని వాదించారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఒక ఘటన చోటుచేసుకున్నది. ఒక మహిళ 3 నెలల కంటే ముందుగానే ప్రసవించినది. కావున హుజూర్ సల్లల్లాహు అలైమి వసల్లం ఆ మహిళకు రెండవ పెళ్ళి చేసుకోనుటకు అనుమతినిచ్చారు. కావున ఈ అంశం తీర్మాణించబడింది. (అల్ ఫజల్, ఖాదియాన్ దారుల్ అమాన్, 4 మే 1914, పుట 14).

కావున నా దృష్టిలో ఒక వితంతువు తరువాత రోజులలో గర్భిణి తెలినచో ఆ మహిళ తన 4 నెలల 10 రోజుల వ్యవధిని పూర్తి చేసుకొని కూడ ప్రసవం జరిగే అంత వరకు వేచి ఉండాలి. ఒకవేళ 4 నెలల 10 రోజుల కంటే ముందే ప్రసవించినచో అట్టి పరిస్థితులలో కూడ 4 నెలల 10 రోజుల వ్యవధిని పూర్తి చేయవలసి ఉంటుంది. ఈ నా అభిప్రాయం " ఎవరి మృతిపై కూడ 3 రోజుల కంటే ఎక్కువగా ఎవరు శోకమును పాటించరాదు. హాం మృతిని భార్య మాత్రం 4 నెలల 10 రోజుల వ్యవధిని పూర్తి చేయాలి" అనే హదీస్‌ను ఆధారం చేసుకొని చెబుతున్నాను. (సమి బుఖారి, కితాబుల్ జనాయిజ్, బాబ్ ఇహ్‌దాదిల్ మర్అతి అల ఘైరి జైజిహా)

ఈ హదీస్ తెలియజేయు మరొక విషయమేమనగా, ఇక్కడ తలాఖ్ మరియు గర్భిణి వారి నిబంధనలు వర్తించవు. ఇక్కడ భార్య శోకమును పాటించు వ్యవధి 4 నెలల 10 రోజులు అని తెల్పడం జరిగింది. ఒకవేళ కేవలం గర్భిణియా కాదా తెలుసుకోవడానికే ఈ వ్యవధి అని భావించినచో ఇందుకు విడాకుల వ్యవధి సరిపోతుంది. కాని 4 నెలల 10 రోజులను నిర్ధారించడంలో అల్లాహ్ తాలా యొక్క ఉద్దేశం ఈ మధ్య కాలంలో గర్భిణియా? కాదా? అనే విషయం తెలియడంతో పాటు ఆమేపై ఉన్న దు:ఖ పూరిత రోజులు కూడ గడిచిపోతాయి. అందుకే విడాకుల కొరకు ప్రసవం లేదా 3 నెలలు అని నిర్ణయించడం జరిగింది. కాని వితంతువు విషయంలో మాత్రం 4 నెలల 10 రోజుల వ్యవధిని తప్పకుండా పూర్తి చేయవలసి ఉంటుంది. కావున నా దృష్టిలో వితంతువు యొక్క వ్యవధి ఆమే గర్భిణియా? కాదా? అని చూడకుండా 4 నెలల 10 రోజులను పూర్తి చేయాలి. ఒకవేళ గర్భిణియే అని తెలిసినా కూడ ఆపై 4 నెలల 10 రోజుల వ్యవధి కంటే ముందగానే ప్రసవించినా కూడ ఆ మహిళ తన శోక వ్యవధిని 4 నెలల 10 రోజులను తప్పకుండా పూర్తి చేయాలి. ఈ నా అభిప్రాయం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా " భార్య శోకమును పాటించు దినములు 4 నెలల 10 రోజులు" ను ఆధారం చేసుకొని చెప్పడం జరిగింది. ఖుర్‌ఆన్ మజీద్ ఆదేశం కూడ ఈ విధముగానే ఉన్నది. (సమాప్తం)

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

## సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్‌ను అడిగిన ప్రత్యేకమైన ప్రశ్నలకు హుజూర్ గారు ఇచ్చినటు వంటి ఎంతో వివరణాత్మకమైన సమాధానాలు.

(గత సంచిక తరువాత)

ఇక చూచుకున్నచో వితంతువు యొక్క వ్యవధి. ఈ వ్యవధిని గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు.

వల్లజీన యుతవఫ్ఫౌన మిన్‌కుం వ యజరూన అజ్‌వాజన్ య్యతరబ్బస్‌న బిఅన్‌ఫుసిహిన్న అర్‌బఅత అష్‌హురిన్ వ అష్‌ర ఫ ఇజా బలఘ్‌న అజలహున్న ఫలా జునాహ అలైకుం ఫిమా ఫఅల్‌న ఫీ అన్‌ఫుసిహిన్న బిల్ మఅరూఫి వల్లాహు బిమా తఅమలూన ఖబీరు (బఖ్రాహ్: 235).

అనగా మీలో ఎవరి ప్రాణాలైన హరించి వేయబడినప్పుడు, వారి జ్ఞాపకార్థంగా వారి భార్య ఉన్నచో అట్టి వ్యక్తుల భార్యలు తమకు తాముగా 4 నెలల 10 రోజుల వరకు వేచి ఉండవలెను. వారు తమ నిరీక్షణ వ్యవధిని పూర్తి చేసుకున్నచో వారు తమకు నచ్చిన విధముగా (అనగా మరల వివాహం చేసుకోవచ్చును లేదా వారి భార్యగానే ఉంటూ వారి గౌరవ మర్యాధలను కాపాడవచ్చును) నడుచుకో వచ్చును. ఈ విషయంలో వారికి ఎలాంటి పాపము అంటుకోదు. మీరు చేయు ప్రతిదానిని అల్లాహ్ వీక్షిస్తూనే ఉన్నాడు.

ఒకవేళ ఆ వితంతువు గర్భం దాల్చినట్లు తరువాత తెలిసినచో అట్టి స్థితిలో వారి వ్యవధిని గూర్చి అనుచరుల కాలం నుండి భిన్నభిప్రాయాలు కొనసాగుతూ వచ్చాయి. కావున కొంతమంది అనుచరులు వ ఉలాతుల్ అహ్‌మాలి అజలుహున్న అన్ యజఅన హమ్‌లహున్న (తలాఖ్: 5) సూక్తిని దృష్టియందుంచుకొని వ్యక్త పర్చిన అభిప్రాయ మేమనగా, వితంతువు గర్భవతి అయినచో ప్రసవం తరువాతయే వారి వ్యవధి ముగుస్తుంది. ఆ ప్రసవం భర్త చనిపోయినా మరుసటి క్షణమే అయినా కూడ వారి వ్యవధి పూర్తి అయినట్లే అవుతుంది. ఇందుకోసం వారు హజ్రత్ సబీఅ సల్మా రజిను ఘటనను ఆధారముగా పేర్కొన్నారు. ఆ ఘటన ఈ విధముగా గలదు. హజ్రత్ సబీఅ సల్మా రజి హజ్రత్ సఅద్ బిన్ ఔలా రజితో నిఖా చేసుకున్నది. హజ్రత్ సఅద్ హజ్జతుల్ విదా సందర్భములో మృతి చెందారు. అప్పటికే సబీఅ రజి గర్భవతిగా ఉన్నది. కొన్ని రోజుల తరువాతయే ఆమే కుమారుడిని ప్రసవించినది. అలా ఆమే తన పురుడు దినములను పూర్తి చేసుకున్న తరువాత వివాహం కోసం సందేశం పంపించే వారితో నిశ్చితార్థం చేసుకోవడం కోసం సింగారించుకున్నది. అబ్దుద్దార్ తెగకు చెందిన ఒక వ్యక్తి అబూ సనాబిల్ బిన్ బఅకక్ రజి ఆమేతో నీవు నీకు వివాహ సంబంధంను పంపించిన వారి కోసం సింగారించుకొని, వివాహం చేసుకోవాలని భావిస్తున్నావా? దేవుని ప్రమాణం నీవు 4 నెలల 10 రోజుల వ్యవధిని పూర్తి చేసుకోనంత వరకు నీవు వివాహం చేసుకోకూడదని వారించారు. అందుకు హజ్రత్ సబీఅ రజి ఇలా తెల్పినది. అందుకు నేను హుజూర్ అన్వర్ సన్నిధికి చేరుకొనిఈ విషయంను గూర్చి అడిగి తెలుసుకున్నాను. అందుకు హుజూర్ (స) ప్రసవం తరువాత నీవు స్వతంత్రను కల్గియున్నావు. కావున ఒకవేళ నీవు సముచితము గా భావించినచో వివాహం చేసుకొవచ్చును అని సమాధానం ఇచ్చారు). ఇతర అనుచరులను చూసినచో హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ అలీ రజి, హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజియల్లాహు అన్‌హుంల అభిప్రాయం మేరకు గర్భినిగా ఉన్న వితంతువు ప్రసవించడం మరియు 4 నెలల 10 రోజుల వ్యవధిలో ఏది ఎక్కువ వ్యవధి అయితే ఆ వ్యవధియే వింతువు వ్యవధి అనబడుతుంది.

గర్భినిగా ఉన్న వితంతువు ప్రసవించడంతోనే ఆమే వితంతువు వ్యవధి ముగిసిపోతుందని వాదించే అనుచరుల వద్ద హజ్రత్ సబీఅ రజి ఘటన తప్ప మరే ఆధారము లేదు. పైగా అహ్‌దీస్‌కు చెందిన గ్రంథాలను పరిశీలించి చూసినచో ఈ ఘటనను తెల్పిన కథకులలో, హజ్రత్ సబీఅ సల్మా రజి భర్త పేరులో, భర్త మృతి చెందిన సమయం, మృతి చెందిన విధానంలో (సహజ మరణం లేదా హత్య చేయబడ్డారా) అన్నింటికి మించి హజ్రత్ సబీఅ సల్మా రజికు జన్మించిన కుమారుడి విషయంలో కూడఅనేక భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. వీటి దృష్ట్యా ఈ ఘటన సరైనదని ఖచ్చితముగా చెప్పలేక పోవచ్చును.

ఇవియే గాకుండా ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఖిలాఫతే రాషిదా కాలంలో జరిగిన ఇస్లామీయ యుద్ధాలలో అన్ని వయస్సులకు చెందిన వందలాది మంది అనుచరులు వీరమరణాన్ని పొందారు. నిశ్చయముగా వారిలో అనేక మంది అనుచరుల భార్యలు, ఆయా అనుచరులు వీరమరణం పొందునాటికి ఖచ్చితముగా గర్భినిగా ఉండవచ్చును. కాని వారిలో ఎవరు కూడ ప్రసవం జరిగిన వెంటనే వివాహం చేసుకున్న ఆధారాలు, ఘటనలు ఏ ఒక్కటి కూడ మనకు కనిపించదు. జీవిత మరియు చారిత్ర గ్రంథాలలో కూడ ఇందుకు తగిన ఆధారాలు లేకపోవడం ఈ అంశాన్ని అనుమానస్పదంగా మారుస్తుంది. కావున ఆ ఒక్క ఘటనను ఆధారం చేసుకొని పవిత్ర ఖుర్‌ఆన్ తెల్పిన 4 నెలల 10 రోజుల స్పష్టమైన వ్యవధిని ఏ విధముగా మనం వదిలి వేయగలం?.

ఇదియే గాకుండా హదీస్‌లలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకరు మృతి చెందినప్పుడు పెడబొబ్బలు పెడుతూ ఏడ్వకూడదని తెల్పుచూ ఇలా అన్నారు. ఎవరి మృతి చెందిన కూడ మూడు రోజుల కంటే ఎక్కువగా శోకాన్ని జరుపుకోకూడదు. కేవలం ఆ వితంతువు మాత్రమే తన భర్త మృతిపై 4 నెలల 10 రోజుల పాటు శోకంను జరుపుకోవచ్చును.

(సహి బుఖారి, కితాబుల్ జనాయిజ్, బాబ్ ఇహ్‌దాదిల్ మర్అతి అలా ఘైరి జౌజిహా).

ఈ హదీస్‌లో కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గర్భినిగా ఉన్న వింతంతువు కొరకు ఆమే కేవలం ప్రసవం వరకే శోకంను పాటించును ఎలాంటి అవకాశంను కల్పించలేదు.

అదే విధముగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ప్రసవం తో పాటు వ్యవధిని పూర్తి చేయాలని బోధించడమైనది. ఆ బోధనలు కేవలం విడాకుల విషయంలో వర్తించును. కాని భర్త మృతిని గూర్చి ఎలాంటి అంశాన్ని ప్రస్తావించలేదు.

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ రచన ఆర్యధర్మ్‌లో వ ఉలాతుల్ అహ్‌మాలి అజలుహున్న అన్ య్యజఅన హమ్‌లహున్న అనే ఖుర్‌ఆన్ సూక్తిని అనువాదం చేస్తూ ఈవిధముగా తెలిపారు. ఇందులో ఈ సూక్తిని తలాఖ్‌తో అనుసంధానం చేస్తూ మనకు మార్గదర్శకాన్ని ఇవ్వడం జరిగింది. అనగా పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క ఈ ఆదేశం తలాఖ్ పొందిన మహిళలకు వర్తిస్తుంది కాని వితంతువులకు మాత్రం కాదు.

ఈ క్రమంలోనే హుజూర్ అలైహిస్సలాతు వస్సలాం మరల ఇలా తెలిపారు:

వ ఉలాతుల్ అహ్‌మాలి అజలుహున్న అన్ యజఅన హమ్‌లహున్న అనగా గర్భిణిగా ఉన్న మహిళల విడాకుల వ్యవధి వారు ప్రసవించే వరకు ఉంటుంది. కావున ప్రసవ కార్యక్రమాలన్ని ముగిసేంత వరకు వారు రెండవ వివాహం చేసుకోకుండా ఉండవలెను. ఇందులోని ఆంతర్యమేమనగా ఒకవేళ గర్భిణిగా ఉన్న సమయంలోనే మరొకరితో వివాహం చేసుకున్నచో అప్పుడు రెండవ భర్త వీర్యకణాలు కూడ కలిసే అవకాశం ఉంటుంది. ఫలితముగా వారసత్వం చెరిగిపోతుంది. పైగా ఆ ఇరువురు కుమారులలో ఎవరు ఎవరి కుమారుడని తెల్చడం కష్టమవుతుంది?.

(ఆర్యధర్మ్, రూహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 21)

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు కూడ ఖుర్‌ఆన్ తరగతులలో తలాఖ్ అధ్యాయానికి చెందిన ఈ సూక్తిని (విడాకులు తీసుకున్న తరుణంలో )గర్భిని ప్రసవ వ్యవధి మరియు 3నెలలు వ్యవధిని (వితంతువులు గాకుండా) పూర్తి చేయు మహిళలను గూర్చి విడమర్చి చెప్పారు. కాని 4 నెలల 10 రోజుల వ్యవధిని పూర్తిచేయు వితంతువులను గూర్చి మాత్రం చెప్పలేదు. ఈ క్రమంలోనే హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు:

నెలసరి రాని మహిళలు అనగా 1, వృద్ధురాల్లు, 2, యవ్వనంలోకి అడుగుపెట్టని బాలికలు.

(పేజి నెం 9లో చదువుము)

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది.అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

## హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఆన్‌లైన్ సమావేశాలు, భేటి కార్యక్రమాలు.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన దివి 28 నవంబర్ 2020న పశ్చిమా ఆఫ్రికాకు చెందిన ఘూనా దేశపు జాతీయ స్థాయి మజ్లిస్ ఆమిలా (కార్యనిర్వాహక సమితి) కు ఎం.టి.ఏ కు చెందిన వహ్బాబ్ స్టూడియో ప్రాంగణం బుస్తానే అహ్మద్ నుండి తమ ప్రియతమ ఇమాం హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో విరూచ్వల్ సమావేశమయ్యే భాగ్యము లభించినది. అంతకు ముందు హుజూర్ అన్వర్ 2004లో తమ ఖిలాఫత్ కాలంలో మొదటి సారిగా ఘూనా పర్యటనకు వెళ్ళినప్పుడు ఆ సమయంలో అక్రా నగరంలోని అహ్మదియ్య మిషన్ యొక్క జాతీయ కేంద్రంలో జాతీయ స్థాయి కార్యనిర్వాహక సమావేశం జరిగింది. ఈ కారణంగా చూసినచో 28 నవంబర్ 2020 నాటి రోజు ఒక ప్రత్యేకతను సంతరించుకున్న రోజు అనబడుతుంది. అనగా సుమారు 16 సంవత్సరాల తరువాత రెండవ సారి ఘూనాకు చెందిన జాతీయ కార్యనిర్వాహక సమితి సభ్యులతో సమావేశం అయ్యే భాగ్యం లభించినది.

ఈ సమావేశం 12 గంటల 18 నిమిషాలకు ప్రారంభము కాగా, సుమారు 80 నిమిషాల పాటు కొనసాగింది. సమావేశ కార్యక్రమ ప్రారంభించడానికి ముందు హుజూర్ అన్వర్ దుఆ చేయించారు. సమావేశ సమయంలో ఎంతో ప్రేమానురాగం మరియు కరుణాలతో హుజూర్ అన్వర్ ముఖము తేజోవంతముగా, చిరునవ్వుతో కనిపించసాగింది. ప్రతి కదలికలో హుజూర్ అన్వర్ ప్రేమానురాలు కనిపించసాగాయి. విలువైన సూచనలు, కనువిప్పు కల్గించు సలహాలు, సుందరమైన వాతవరణంను తలిపించ సాగింది. దుఆ తరువాత కార్యనిర్వాహక సమితి సభ్యులు ఒకరి తరువాత ఒకరుగా నిలబడి తమను తాముగా పరిచయం చేసుకున్నారు. తమ తమ శాఖలను గూర్చిన విలువైన సలహాలు, సూచనలను హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి నుండి పొందారు.

ఘూనా వారి అదృష్టమేమనగా వారిలో అనేక మందిని హుజూర్ అన్వర్ గుర్తించారు. పరిచయ సమయంలో హుజూర్ అన్వర్ అట్టి అదృష్టవంతులను చూస్తూ ఎంతో ప్రేమగా వారి పట్ల ఉన్న పరిచయాన్ని గుర్తు చేసుకొంటూ వారి మనస్సుకు సంతోషాన్ని చేకూర్చారు. సభ్యులందరి మనస్సులను హత్తుకునే సమయం ఇది. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్‌కు అక్కడి అనేక ప్రాంతాలు, అనేక మందిని గూర్చి వ్యక్తిగతమైన పరిచయాలు గలవు.

గౌరవనీయులైన మౌల్వీ ముహమ్మద్ బిన్ స్వాలిహ్ గారు, అమీర్ మరియు మిష్నరి ఇంచార్జ్‌గారు, నాయబ్ అమీర్‌లతో పరిచయం అయిన తరువాత హుజూర్ అన్వర్ జమాఅత్ అహ్మదియ్య ఘూనా యొక్క జనరల్ సెక్రటరి గారిని గూర్చి అడిగి తెలుసకున్నారు. ఆపై వారు తమ విధులను ఏ విధముగా ఇంకా మెరుగు పర్చుకోగలరో తెలియజేయునట్టి మార్గదర్శకాలిచ్చారు. ఆపై హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. మీరు ప్రతి రోజు రెండు గంటల సమయమైనా మిషన్ హౌజ్‌కు వచ్చి విధులను నిర్వహించినచో బాగుటుంది.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఘూనాకు చెందిన జామిఅ అహ్మదియ్య ప్రిన్సిఫల్‌ను విద్యార్థులను గూర్చి, వారి సంఖ్యను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అందుకు ప్రిన్సిఫల్ గారు అంతర్జాతీయ్య జామిఅ అహ్మదియ్య ఘూనాలో ప్రస్తుతం 24 దేశాలకు చెందిన 231 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా " మా షాఅ అల్లాహ్ ఇది నిజముగా అంతర్జాతీయ్య జామిఅగా నిలిచింది " అని ప్రశంసించారు.

ఈ సంవత్సరం అల్లాహ్ తాలా అనుగ్రహం వలన తహ్రీకే జదీద్ ఆర్థిక త్యాగంలో మొదట నిలిచిన 10 దేశాలలో ఘూనాకు కూడ చోటు లభించిన ది. ఈ క్రమంలోనే జాతీయ స్థాయికి చెందిన తహ్రీకే జదీద్ సెక్రటరి తనను తాను పరిచయం చేసుకున్నప్పుడు హుజూర్ అన్వర్ జమాఅత్ అహ్మదియ్య ఘూనా తహ్రీకే జదీద్ చందాలలో ప్రపంచంలోనే మొదటి 10 దేశాలలో ఒకటిగా నిలిచినందుకు అభినందనలు తెలిపారు. పైగా మార్గదర్శకాలు కూడ ఇచ్చారు.

వఖ్ఫేజదీద్ ఆర్థిక సంవత్సరం కూడ ముగింపునకు చేరుకుంటుంది. కావున హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ వఖ్ఫేజదీద్ జాతీయ సెక్రటరితో తహ్రీకే జదీద్ వలే మీరు కూడ ముందడు వేయాలని ప్రోత్సహిస్తూ ఘూనా ఆఫ్రికా దేశాలలోనే మొదటి స్థానంలో నిలవాలని, ఇదే నా ఆకాంక్ష, కోరిక అని, ఘూనా అహ్మదీయులందరి వరకు నా ఈ సందేశాన్ని చేర్చగలరని కూడ తెలిపారు.

ప్రియతమ నాయకులు నాయబ్ సెక్రటరి తబ్లీఘ్ గారికి ఈ విధముగా దిశా నిర్ధేశాలు చేశారు. కోవిడ్ -19 వలన సామూహికముగా ప్రచారం చేయు అవకాశం లేకున్నప్పటికి తప్పకుండా వ్యక్తిగతంగానైన ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి. నిర్వహించుటకు ప్రయత్నించాలి అని సూచించితూ ఇలా తెలిపారు:

ఈ కోవిడ్ -19 వలనే మీరందరు నాతో ఇలా ప్రత్యక్షముగా మాట్లాడగల్గుతున్నారు. నేను కూడ ఘూనాకు చెందిన జాతీయ స్థాయి కార్యనిర్వాహక సమితి సభ్యులతో మాట్లాడుచున్నాను. ఈ విధముగానే మీరు కూడ నూతన మార్గాలను ప్రచారం కొరకు అన్వేషించండి. కోవిడ్ సమయంలో కూడ మనం ఏ విధముగా ప్రజల వద్దకు చేరుకోగలము?, ఏ విధముగా వారికి ప్రచారం చేయగలము? అని క్రమముగా ఒక కార్యాచరణను ఏర్పాటు చేయండి. ఆపై అందుకు అనుగుణముగా ఆచరించండి. నేను మీకు ముందుగా తెల్పినట్లుగా అనేక మార్గాలు, మాధ్యమాలు మనకు అందుబాటులో ఉన్నాయి. వాటిని ఉపయోగించుకుంటూ నేటి కాలంలో మనం మన పనులను చక్కబెట్టు కోవచ్చును.

ఘూనాకు చెందిన సెక్రటరి తాలీమ్‌తో కూడ హుజూర్ అన్వర్ ప్రేమానురాగాలతో సంభాషించారు. ఆ క్రమంలోనే ఇలా అన్నారు. నేను ఘూనా నుండి వస్తున్నప్పుడు మీరు నిండు యువకులు ఉన్నారు. కాని నేడు వయస్సు మల్లిన వారిలా తయారు అయ్యారు. ఆపై మరల హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. మీ వద్ద యునివర్సిటిలో చదువుకునే విద్యార్థిని విద్యార్థుల వివరాలు ఉండవలెను. అదే విధముగా సెకండ్రి స్కూల్‌కు వెళ్ళే విద్యార్థిని విద్యార్థుల వివరాలు, ప్రాథమికోన్నత పాఠశాలలకు వెళ్ళే విద్యార్థిని విద్యార్థుల వివరాలు మరియు స్కూల్ వదిలి వేసిన వారి వివరాలు కూడ మీ వద్ద ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలి. వదిలి వేయడానికి గల కారణాలు ఏమిటి?. వారు ఎందుకు విద్యను అభ్యసించడం లేదో తెలుసు కోండి. అదే విధముగా విద్యను అభ్యాసించాలనే ఆకాంక్ష ఉన్నటు వంటి విద్యార్థిని విద్యార్థుల పట్టికను తయారు చేసి, వారి పరిస్థితులు, కుటుంబ మరియు ఆర్థిక స్థోమతలను గూర్చి కూడ వివరాలు సేకరించ గలరు. ఆపై మనం అలాంటి విద్యార్థులకు ఏ విధముగా సహాయాన్ని అందించ గలము?, జమాఅత్ వారికి ఏ విధముగా సహకరించలగలదు? వంటి అన్ని రకాల సమాచారాలు ఉండాలి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ జమాఅత్ ప్రచురిస్తున్నటు వంటి "గైడెన్స్" పత్రికను గూర్చి జాతీయ ప్రచురణ సెక్రటరిని అడిగి తెలుసుకున్నారు. ఆపై ఈ విధముగా తెలిపారు. ఈ పత్రిక క్రమం తప్పకుండా ప్రచురించాలి. ఎందుకనగా అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ అహ్మదియ్య ఘూనాలో ఎంతో మంది మేధావులు ఉన్నారు. అందుకు తగిన అంశాలు కూడ ఉన్నాయి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ముఖ్యకోశాధికారిని ఉద్దేశిస్తూ ఈ విధముగా సూచనలు ఇచ్చారు. ప్రతి రసీద్‌ను మీరు పరిశీలించి చూడాలి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇంటర్నల్ ఆడిటర్ గారికి ఆడిట్‌ను గూర్చి కొన్ని ముఖ్య సలహాలు సూచనలు ఇస్తూ ఇలా అన్నారు. 3 నెలలకు ఒకసారి లేదా చివరికి సంవత్సరంలో 2 సార్లు అయినా తప్పకుండా ఆడిట్ చేయాలి. (తదుపరి సంచికలో).

**హదీస్ వాఖ్యములు**

"ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను"

(అబూ దావూద్, కితాబుల్ మనాసిక్)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

**నూరుల్ ఇస్లాం శాఖ:**

అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 14 oct 2021 Issue No. 41.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

## హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి పర్యటనల నివేదిక. 24 అక్టోబర్ గురువారం 2013.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రసంగం 7:35 నిమిషాల వరకు కొనసాగింది. ప్రసంగం చివరిలో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు దుఆ చేయించారు.

ఆ తరువాత అతిథులకు భోజన ఏర్పాట్లు చేశారు.

భోజనం తరువాత కొంత మంది అతిథులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో భేటి అయ్యే భాగ్యమును పొందారు. ఇందుకోసం హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారు స్టేజి పై నుండి క్రిందికి దిగి వచ్చారు. అతిథులు ఒకరి తరువాత మరొకరు వచ్చి హుజూర్ అన్వర్ సన్నిధికి చేరుకొని కరాచాలం చేయు భాగ్యమును పొందారు. హుజూర్ అన్వర్ ఆ సందర్భములో ప్రతి ఒక్కరితో మాట్లాడినారు. ఆపై వారిని గూర్చి అడిగి తెలుసుకున్నారు. ప్రతి అతిథి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో ఫోటో దిగే భాగ్యమును పొంది, ఆ అవకాశంను తమ అదృష్టముగా భావించారు.

కార్యక్రమములో పాల్గొన్న అతిథుల అభిప్రాయాలు:

ఈ రోజు కార్యక్రమములో పాల్గొన్న అతిథులందరు నేటి కార్యక్రమములో ఖలీఫతుల్ మసీహ్ గారి వ్యక్తిత్వం మరియు ఖలీఫతుల్ మసీహ్ గారి ప్రసంగం మాపై చాలా ప్రభావాన్ని చూపాయని, హుజూర్ అన్వర్ ప్రసంగం వాస్తవంతో నిండియున్నదని , ఈ రోజే మాకు ఇస్లాం యొక్క అందమైన బోధనలను గూర్చిన అవగాహన కల్గిందని నిర్మొహమాటంగా వెల్లడించారు.

అబోరిజనల్ తెగకు చెందిన ఆంటిరోబిన్ గారు తన తెగలోని వృద్ధ మహిళ అయినందున వారికి వారి తెగ వారు చాలా గౌరవాన్ని ఇస్తారు. వారు తమ అభిప్రాయాన్ని ఈ విధముగా తెలియజేశారు. నేటి కార్యక్రమములో నన్ను గౌరవించారు. నేను ఈ విషయాన్ని గూర్చి ఆలోచించలేను. మా అబూరిజినియస్ పతాకమును కూడ ఇక్కడ ఎగర వేశారు. ఇలాంటి గౌరవాన్ని ఎవరు కూడ మాకు ఎక్కడ ఇవ్వలేదు. వీరు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి శ్రీమతిని కూడ కలిసారు. వారిని కలిసి బయటికి వస్తున్నప్పుడు ఏడుస్తూ వచ్చారు. ఈ రోజు మీమరందరు నాకు ఎంతో గౌరవాన్ని ఇచ్చారు అని పదే పదే గుర్తు చేయసాగింది.

కొందరు పార్లమెంట్ సభ్యులు, ఇతర అతిథులు కూడ వారి వారి అభిప్రాయాలను వెల్లడించారు. అవి మీ ముందు ప్రస్తావించబడుచున్నవి.

పార్లమెంట్ సభ్యులు మైకెల్ లాతర్ గారు తమ అభిప్రాయాలను ఈ విధముగా వెల్లడించారు. హుజూర్ అన్వర్ ప్రసంగాన్ని విన్న తరువాత నేను చాలా ఉద్వేగానికి గురైయ్యాను. హుజూర్ ప్రసంగానికి చాలా ప్రభావితుడినైయ్యాను. ఈ మనస్సులను రంజింప జేయు ప్రసంగం. ఆ ప్రసంగం ఈ మస్జిద్ విషయంలో ప్రతి ఒక్కరిని సంతృప్తి పర్చింది. హుజూర్ ప్రసంగం మధ్యలో నేను ప్రత్యేకించి ముస్లిమేతరుల ముఖాలను చూశాను. వారు కూడ హుజూర్ ప్రసంగాన్ని ఎంతో ఉత్సాహముగా వింటూ ఉండడాన్ని నేను గమనించాను.

నిశ్చయముగా హుజూర్ అన్వర్ ఒక గొప్ప వ్యక్తిత్వం గలవారు. హుజూర్ అన్వర్‌ను కలుసుకోవాలనే ఆలోచనలతో వాస్తవానికి నేను ఈ వారమంతయు ఆందోళనగా ఉన్నాను. నిజం చెప్పాలంటే నేను నాకు తెలిసిన ఒక అహ్మదియ్య మిత్రుడిని వీకెండ్‌లో నా కార్యాలయానికి కూడ పిలిచాను. తద్వారా హుజూర్ అన్వర్‌ను కలుసునప్పుడు ఏ విధముగా కలవాలి అనే విషయాలను నేర్చుకోవాలని చూశాను. హుజూర్ అన్వర్‌ను గౌరవించడంలో, మర్యాదగా చూసుకోవడంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని నేను భావించసాగాను. ఈ కార్యక్రమము ప్రారంభమవడానికి ముందు జరిగిన భేటిలోనే హుజూర్ అన్వర్ గారి గదిని చాలా ఆడంభరముగా అలంకరించారని తెలిపారు. వాస్తవమేమనగా హుజూర్ అన్వర్ లాంటి మహాశయులకు ఇలాంటి ఆడరంభరమైన అలంకరనలే చేయాలి. ఇంత గొప్ప మార్గదర్శకులై ఉండి కూడ నిరాడంబరతను కోరుకోవడం హుజూర్ స్థాయికి తగినది కాదనిపిస్తుంది.

డాక్టర్ రోజర్ నోఅకీన్.... కూడ ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయాన్ని వెల్లడించుతూ ఇలా అన్నారు. హుజూర్ అన్వర్ చాలా దూరం ప్రయాణం చేసి ఆస్ట్రేలియాకు రావడం, మాకు భేటి అయ్యే అవకాశంను కల్పించడం ఒక అసాధారణమైన విషయం. హుజూర్ మనస్సును హత్తుకునే సందేశం విజ్ఞతతో కూడిఉన్నది. హుజూర్ సందేశం శాంతి సామరస్యములతో నిండియున్నది. మీరందరు హుజూర్ అన్వర్ పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి. వారు ఎల్లప్పుడు ఆరోగ్యముగా, సురక్షితముగా ఉండాలని మేము ఆశిస్తున్నాము. ఎందుకనగా వారు ఎంతో గొప్ప మహోన్నతమైన వ్యక్తిత్వం గలవారు.

పోలీస్ కమీష్నర్ లాన్‌స్టేవార్ట్ గారు తమ అభిప్రాయాన్ని ఈ విధముగా బహిర్గతపరిచారు. హుజూర్ అన్వర్ ప్రసంగం ద్వారా మనం ఒక విషయాన్ని నేర్చుకున్నాము. ఒకవేళ మనం ఈ ప్రపంచంలో శాంతి సామరస్యతలను కోరుకున్నచో మనలో ప్రతి ఒక్కరు వ్యక్తిగతముగా ఈ బాధ్యతను నిర్వహించవలసి ఉంటుంది. ప్రతి ఒక్కరు తమ మంచి వ్యక్తిత్వాన్ని ప్రదర్శించవలసి ఉంటుంది.

మరల వారు ఇలా తెలిపారు. ఇంత గొప్ప మహోన్నతమైన వ్యక్తి మన మధ్యలో ఉండడం, ప్రపంచంలోని రెండు వందల దేశాలలో ఉన్న జమాఅత్‌కు మార్గదర్శకం చేయునట్టి ఇంత గొప్ప మహోన్నతులు మన మధ్యలో ఉండడం నిశ్చయముగా ఆశ్చర్యకర విషయమం. నిజానికి ఇది మనకు ఒక అసాధారణ విషయం.

మరల వారు ఇలా తెలిపారు: హుజూర్ అన్వర్ గారి సందేశం మరియు ఆలోచనలు మొత్తం మాకు ఉన్నట్లుగానే ఉన్నాయి. నా దృష్టిలో పోలిసులు కూడ ఈ విధానంనే అనుసరించవలెను. నేటి సాయంత్రం ఎంతో గొప్ప సాయంత్రం. అహ్మదియ్య ముస్లిం జమాఅత్ పట్ల మాకెంతో గౌరవం ఉన్నది.

మరల పార్లమెంట్ సభ్యులు మైకేల్ పుచ్చి గారు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. వారు కూడ తమ అభిప్రాయాన్ని ఈ విధముగా తెలిపారు:

ఈ ప్రాంతపు చరిత్రలో ఇదొక అద్భుత ఘట్టము. హుజూర్ అన్వర్ ఇక్కడ పర్యటించడంను నిజంగా మేము ఎంతో గౌరవముగా భావిస్తున్నాము. హుజూర్ అన్వర్ గారు ఎంతో ప్రభావశీలురు.

ప్రెసిడెంట్ ఆఫ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ లాహురి కోన్‌సకి గారు తమ అభిప్రాయాలను ఈ విధముగా తెలియజేశారు: హుజూర్ అన్వర్ గారి సందేశం మనందరం ఒకరికొకరం ప్రేమాభిమానాలతో ఉండాలని సూచించడం నాకు ఎంతగానో నచ్చింది. ఒకవేళ మీరు ఇతరులకు చెడు తలపెట్టినచో మీరు మస్జిద్‌కు వచ్చి ప్రార్థనలు చేయడం కూడ వ్యర్థమే అవుతుందని హుజూర్ అన్వర్ తెలిపడం కూడ నన్ను ఎంతో ప్రభావితం చేసింది.

మరల వారు ఇలా తెలిపారు: ఈ శాంతియుత సందేశం ఎంతో సరైనది. హుజూర్ అన్వర్ మరియు అహ్మదీయులందరు ఎంతో ఉత్సాహంతో, ప్రేమానురాగాలతో ఇతరులను కలుస్తుంటారు. ఈ నూతన మస్జిద్ మా ప్రాంతంలో ఒక అసాధారణమైన నిర్మాణం. ఒకవేళ హుజూర్ అన్వర్ శాశ్వతముగా ఆస్ట్రేలియాలో ఉండాలనుకున్నచో మేము ఎంతో మర్యాద పూర్వకముగా స్వాగతించుచున్నాము.

స్టేఫన్ నోస్కే గారు ఒక ఫాద్రి. వారు తమ అభిప్రాయాన్ని ఈ విధముగా వెల్లడించారు. ఈ సాయంత్రం హుజూర్ అన్వర్ ఒక అసాధారణమైన సందేశాన్ని ఇచ్చినందున నేను హుజూర్ అన్వర్‌కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాను. మాకు మీలాంటి చాలా మంది అవసరం ఉన్నది. మాకు మీ ఆలోచనలను, మీ సందేశాన్ని వ్యాపింపజేయుటకు కూడ చాలా మంది అవసరం ఉన్నది.

(తదుపరి సంచికలో చదవండి)

**126 వ ఖాదియాన్ వార్షిక బహిరంగ సభ దివి: 24, 25, 26, డిసెంబర్ 2021 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలలో నిర్వహించబడును.**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz